నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 7-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 113 పేజీలు:6 వెల: రూ.1/-

మలక్‌పేటలో పేలిన గ్యాస్ సిలిండర్.. హోటల్ వర్కర్ మృతి

మలక్‌పేట ప్రధాన రహదారిలో ఉన్న హోటల్ సోహెల్‌లో శుక్రవారం మధ్యాహ్నం గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. దీంతో ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. మంటలు ఎగిసిపడటం, పొగలు కమ్ముకోవడంతో భయంతో హోటల్ సిబ్బంది, కస్టమర్లు భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో హోటల్ కార్మికుడు షాబుద్దీన్(35) ప్రాణాలు కోల్పోయాడు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, మంటలను ఆర్పేసింది. ప్రమాద వివరాలను స్థానిక ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ హోటల్ పక్కనే ప్రభుత్వ ఆస్పత్రి ఉండటంతో.. మంటలు అటు వైపు వ్యాపించకుండా పోలీసులు, స్థానికులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు సహకరించాలి : ఆర్టీసీ ఎండీ సజ్జనర్

హైదరాబాద్, జనవరి 6:సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలను సురక్షితంగా చేర్చేందుకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థకు పోలీస్, రవాణా శాఖ అధికారులు సహకరించాలని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో పోలీస్, రవాణా శాఖ అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. సంక్రాంతికి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి టీఎస్ఆర్టీసీ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

సజ్జనర్ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తే తలెత్తే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. పండుగకు సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని చెప్పారు. సంక్రాంతికి 4,233 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. జేబీఎస్ నుంచి 1184, ఎల్బీనగర్ నుంచి 1133, అరాంఘర్ నుంచి 814, ఉప్పల్ నుంచి 683, కేపీహెచ్‌బీ/బీహెచ్ఈఎల్ నుంచి 419 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని అన్నారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఆయా రోజుల్లో పోలీస్, రవాణా అధికారులు సంస్థకు సహకరించాలని కోరారు. సొంత వాహనాల్లో ప్రయాణికులను తరలించే వారిపై నిఘా పెట్టాలని సూచించారు.

ఏఏ జిల్లాలకు ఎక్కడి నుంచి బస్సులు..

నిజామాబాద్, కరీంనగర్, మెదక్ వెళ్లే బస్సులు జేబీఎస్ నుంచి, ఖమ్మం, నల్లగొండ, విజయవాడ మార్గాల్లో వెళ్లే బస్సులు ఎల్బీనగర్ నుంచి, మహబుబ్‌నగర్, కర్నూలు వైపు వెళ్లే బస్సులు అరాంఘర్ నుంచి, వరంగల్,హనుమకొండ, తొర్రూర్ వైపు వెళ్లే బస్సులు ఉప్పల్ నుంచి, సత్తుపల్లి, భద్రాచలం, విజయవాడ వైపునకు వెళ్లే బస్సులు కేపీహెచ్‌బీ/బీహెచ్ఈఎల్ నుంచి బయలుదేరుతాయని పేర్కొన్నారు.

ఈ సంక్రాంతికి 585 బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించామని తెలిపారు. www.tsrtconline.inని వెబ్‌సైట్‌లోకి వెళ్లి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు. గత ఏడాది ఆర్టీసీకి సహకరించిన రవాణా శాఖ అధికారులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులను ఎండీ సజ్జనర్ సన్మానించారు.

రూ. 700 కోట్ల టర్నోవర్‌కు చేరిన విజయ డెయిరీ

హైదరాబాద్, జనవరి 6: మూసివేసే దశలో ఉన్న విజయ డెయిరీ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ. 700 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

విజయ డెయిరీ ఉత్పత్తులను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో విజయ డెయిరీ ఉత్పత్తుల స్టాల్‌ను శ్రీనివాస్ యాదవ్ ఇవాళ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్‌కు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తున్నారని, వారందరికి విజయ డెయిరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతోనే ఈ స్టాల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఎంతో నాణ్యమైన విజయ డెయిరీ ఉత్పత్తులకు మొదటి నుండి ప్రజాదరణ ఉందన్నారు. గత ప్రభుత్వాలు విజయ డెయిరీని పట్టించుకోలేదని చెప్పారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో విజయ డెయిరీ ఎంతో అభివృద్ధి సాధించింది. నూతన ఉత్పత్తులు కూడా అనేకం వచ్చాయన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని రావిర్యాలలో నూతనంగా మెగా డెయిరీ నిర్మిస్తున్నాం అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

చరిత్రలో నేటినిజం



సం॥ సింధుగ- పండిగ- తళలను-
మెండగు సంపెశమునకు-మంచిన ఘటలలో
పండంచిన- రుచికరమగ
పండించిన-భాగ్యరాజు పండుగ ఉత్సవన్!!

(జనవరి 7 భాగ్యరాజ జననం..) –రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

మీరు ఆశీర్వదిస్తే డబుల్ స్పీడ్‌తో పని చేస్తాం : మంత్రి కేటీఆర్

నల్లగొండ, ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు మాట్లాడుతాం. అప్పుడు మీ నిర్ణయం మీరు తీసుకోవచ్చు. కానీ పని చేసిన ప్రభుత్వం, పని చేసిన నాయకులు కోరుకునేది ఒక్కటే. ప్రజలు ఆశీర్వదించాలని, అండగా ఉండాలని. మీరు ఆశీర్వదిస్తే రెట్టింపు ఉత్సాహంతో, డబుల్ స్పీడ్‌తో పని చేస్తాం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు పట్టణంలో రూ. 40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు.

గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన వారు నియోజకవర్గాన్ని అనాథను చేశారు. నాలుగేండ్లలో ఒక్కసారి కూడా నియోజకవర్గంలో పర్యటించలేదు అని గుర్తు చేశారు. కానీ ప్రభాకర్ రెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గం అంతా కలియ తిరుగుతున్నారు. అందరికీ అండగా ఉండి, మీకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తాం. భవిష్యత్‌లో మీ ఆదరణ, ప్రోత్సాహం ఇదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

పేదవాడి ముఖంలో చిరునవ్వు లేకపోతే ఆ ప్రభుత్వం పనికిమాలిన ప్రభుత్వం కిందనే లెక్క అని కేసీఆర్ అంటుంటారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీరు ఇచ్చి ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. ఆడబిడ్డల కష్టాలను తీర్చింది కేసీఆర్ మాత్రమే. సాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత కూడా కేసీఆర్‌దే. ఎన్నికల ముందు ఒకలాగా, ఎన్నికల తర్వాత ఒకలాగా మారిపోయే పార్టీ కాదు.. మారిపోయే ప్రభుత్వం కాదు. ఎన్నికల ముందైనా, ఎన్నికల తర్వాత అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రయత్నం చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో ఏనాడైనా ఏ ప్రభుత్వమైనా పేదల కోసం పని చేసిందా? ఆలోచించండి అని ప్రశ్నించారు. ఇవాళ 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి. గతంలో 29 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవి అని కేటీఆర్ గుర్తు చేశారు.

అందమైన చండూరును పరిచయం చేస్తాం..

మీ అందరి ఆశీర్వాదం, అభిమానంతో సరిగ్గా రెండు నెలల కిందట నవంబర్ 6వ తేదీన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దాంట్లో భాగంగా ఇవాళ చండూరు పట్టణంలో రూ. 40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకున్నాం అని తెలిపారు. రూ. 30 కోట్లతో మెయిన్‌రోడ్డుకు శంకుస్థాపనం చేశాం. రాబోయే నాలుగైదు నెలల్లోనే అందమైన చండూరును పరిచయం చేస్తాం. మెయిన్ రోడ్డు ఒక్కటే కాకుండా 10 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 3 కోట్లు, మోరిల నిర్మాణానికి రూ. 2.5 కోట్లు మంజూరు చేసి, శంకుస్థాపనలు చేశామన్నారు. రూ. 2 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మించి, సవ్యమైన వసతి కల్పిస్తాం. రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపనం చేశాం. రూ. 2 కోట్లతో నిర్మించబోయే కొత్త మున్సిపల్ భవనానికి శంకుస్థాపనం చేశామని కేటీఆర్ వెల్లడించారు.

ఊకదంపుడు ఉపన్యాసాలు చేయలేదు..

పట్టించుకునే శాసనసభ్యుడు ఉంటే.. ఇంత వేగంగా పనులు జరుగుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అయి 60 రోజులు అవుతోంది. ఎన్నికల సమయంలో ప్రకటించినట్లు మాదిరిగానే బాధ్యతగా పని చేస్తున్నాము. రెండు నెలల్లో ఇది రెండోసారి రావడం. ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయలేదు. గతంలో వచ్చినప్పుడు ఆరుగురు మంత్రులం కలిసి అన్ని రంగాలపై సమీక్షించాం. వాగ్దానాలు ఇచ్చి వెళ్లాం. దానికి అనుగుణంగా ఇవాళ రూ. 40 కోట్లతో చండూరు పట్టణంలో, గట్టుప్పల్‌లో రూ. 8 కోట్ల 91 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ఎన్నో రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. చండూరు పట్టణమైనా, చౌటుప్పల్ పట్టణమైనా, పూర్వపు నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణాలను మార్చే దిశగా ప్రయత్నిస్తున్నాం. కేసీఆర్ నేతృత్వంలో పూర్వపు నల్లగొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు.

దేశానికి వేగు చుక్క మన తెలంగాణ : మంత్రి కేటీఆర్

సూర్యాపేట, జనవరి 6: భారతీయ జనతా పార్టీ ప్రమాదకరమైన పార్టీ, దాని ఉచ్చులో యువత పడొద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. మతాల మధ్య పంచాయతీ పెట్టడం బీజేపీ పని ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి లాంటి సన్నాసి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఆయన మాట్లాడేవన్ని అబద్ధాలు.. నిలదీస్తే ఒక్క సమాధానం కూడా చెప్పడని మండిపడ్డారు. బీజేపీ వల్ల కార్పొరేట్ శక్తులు బాగుపడ్డాయి. ప్రజలు మాత్రం మరింత అగాధంలోకి వెళ్లారు. మోదీ వల్ల దేశం అప్పులపాలైంది.. దేశం అభాసుపాలైందన్నారు. దేశానికి వేగు చుక్క మన తెలంగాణ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి దిక్సూచిలా తెలంగాణ రాష్ట్ర పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రూ. 30 వేల కోట్లతో దామరచర్లలో అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ఇవాళ ఇంటింటికి సీఎం కేసీఆర్ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో పల్లె ప్రగతి ద్వారా అద్భుతంగా పల్లెలు బాగు పడ్డాయి. భారతదేశంలోనే తెలంగాణా గ్రామ పంచాయతీలు గొప్ప గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత హుజుర్‌నగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎవరి వల్ల రాష్ట్రం ముందుకు పోతుందో ప్రజలే గమనించాలని సూచించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారింది.. దేశాన్ని బాగు చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చే నిధులు రాకపోతే నోరు కూడా మెదపని సన్నాసులు బీజేపీ నాయకులు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి వబ్బం గడుపుకోవాలని కుట్రలు చేస్తున్నది బీజేపీ అని మండిపడ్డారు. బీజేపీ వల్ల ఒక దళితుడిగాని, ఒక గిరిజన వ్యక్తిగాని బాగుపడ్డ దాఖలాలు లేవు అని స్పష్టం చేశారు.

తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు చెల్లించండి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్ : అటవి సంపదపై వచ్చే ఆదాయం ఆ ప్రాంత ప్రజలకే చెందాలనే ఉద్దేశ్యంతో రాయల్టీ డబ్బులను కూలీలకు బోనస్ రూపంలో ప్రభుత్వమే చెల్లిస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అరణ్య భవన్‌లో కూలీలకు తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లింపులు, ఈ సీజన్‌లో తునికాకు సేకరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఆలస్యమైన బోనస్ డబ్బులను వీలైనంత త్వరగా కూలీలకు చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

వేసవిలో సుమారు 2. 50 లక్షల మంది గిరిజన, గిరిజనేతర కూలీలకు ఆదాయం సమకూర్చిపెట్టే తునికాకు సేకరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అడవిపై స్థానిక ప్రజలకే పూర్తి హక్కులు ఉన్నాయని వెల్లడించారు. అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇరు రాష్ట్రాల నెట్ రెవెన్యూ షేర్ లను తేల్చడం, కూలీలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో వారి వివరాల సేకరణ వల్ల బోనస్ చెల్లింపుల్లో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు.

తునికాకు సేకరించే కూలీల పేర్లు, బ్యాంక్ ఖాతాల వివరాల సేకరణ పూర్తైందని, దాదాపు రూ. 233 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డొబ్రియల్, అటవీ అభివృద్ధి సంస్థ వీసీ , ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, అదనపు పీసీసీఎఫ్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌కు గుండెపోటు.. బస్సులో 40 మంది యాత్రికులు

ములుగు , జనవరి 6: (నేటినిజం ప్రతినిధి): కేరళ రాష్ట్రానికి చెందిన ఓ ప్రయివేటు బస్సు యాత్రికులతో భద్రాచలంలోని పర్ణశాల నుంచి తిరిగి బయల్దేరింది. ములుగు జిల్లా నూగూరు మండలం ఎదిరి గ్రామం వద్దకు రాగానే ఆ బస్సు డ్రైవర్ గుండెపోటుకు గురయ్యాడు.

దీంతో బస్సు అదుపుతప్పి రోడ్డు వక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, బస్సులోని యాత్రికులంతా సురక్షితంగా బయటపడ్డారు.

ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది యాత్రికులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టారు. యాత్రికులంతా ఏపీలోని నెల్లూరు జిల్లాకు చెందిన వారని తెలుస్తోంది.

మహానగరంలో గణనీయంగా తగ్గిన ఓటర్ల సంఖ్య

2022 తుది జాబితా ప్రకారం గ్రేటర్‌లో 89.34 లక్షల ఓటర్లు

తాజా జాబితా ప్రకారం 84.62 ఓటర్లు

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహానగర ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2022 తుది జాబితా ప్రకారం గ్రేటర్‌లోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధుల్లో 89.34 లక్షల ఓటర్లు ఉండగా.. కొత్తగా కొందరి పేర్లు చేరినా.. తుది జాబితాలో ఓటర్ల సంఖ్య తగ్గింది. జీహెచ్ఎంసీలో తాజా జాబితా ప్రకారం 84.62 ఓటర్లు ఉన్నారు. జిల్లాల వారీగా ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు గురువారం ప్రకటించారు. ఫొటో సిమిలర్ ఎంట్రీస్, చిరునామా మార్పు, డూప్లికేట్ ఓటర్లే ఓటర్ల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. నవంబర్ 9న ప్రకటించిన ముసాయిదా జాబితాతో పోలిస్తే ఓట్ల సంఖ్య పెరిగింది. ముసాయిదా జాబితా విడుదల చేసే నాటికే ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదై ఉన్న వారి పేర్లను తొలగించారు. హైదరాబాద్ జిల్లాలో అంతకుముందు 43.67 లక్షలుగా ఉన్న ఓటర్ల సంఖ్య ముసాయిదా జాబితా ప్రకారం 41.46 లక్షలకు తగ్గింది. గురువారం విడుదల చేసిన తుది జాబితా ప్రకారం జిల్లా ఓటర్ల సంఖ్య 42.15 లక్షలుగా ఉంది. 68 వేలకుపైగా ఓటర్లు కొత్తగా పేర్లు నమోదు చేసుకున్నారు. 3 వేల మంది పేర్లు తొలగించారు. అత్యధికంగా కార్వాన్ నియోజకవర్గంలో 11,331 మంది, చాంద్రాయణగుట్టలో 10,513 మంది పేర్లు నమోదు చేసుకోగా.. అత్యల్పంగా కంటోన్మెంట్‌లో 758 మంది ఓటర్ల జాబితాలో చేరారు.

శివారు నియోజకవర్గాలో..

ఎప్పటిలానే శేరిలింగంపల్లిలో అత్యధికంగా 6,44,145 ఓటర్లున్నారు. 6,12,700 ఓట్లతో కుత్బుల్లాపూర్ రెండో స్థానంలో, 5,34,805 ఓటర్లతో ఎల్‌బీనగర్ మూడో స్థానంలో ఉన్నాయి. అత్యల్పంగా చార్మినార్‌లో 2,14,774 మంది.. కంటోన్మెంట్‌లో 2,39,254 ఓటర్లున్నారు. కోర్ ఏరియాలో ఓటర్ల సంఖ్య 2.14 లక్షల నుంచి 3.32 లక్షల వరకు ఉండగా.. శివార్లలో మహేశ్వరమినహా ఇతర నియోజకవర్గాల్లో 4.26 లక్షల నుంచి 6.44 లక్షల మంది ఓటర్లున్నారు. హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాల్లో 42.15 లక్షల మంది ఓటర్లు ఉండగా.. శివార్లలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధుల్లో 42.47 లక్షల మంది ఓటర్లు ఉండడం గమనార్హం. కోర్ ఏరియాలోని 15 నియోజకవర్గాల కంటే శివారు నియోజకవర్గాల్లో ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.

ముగిసిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఈవెంట్స్.. 1,11,209 మంది క్వాలిఫై

-554 ఎస్సై పోస్టులకు తుది రాత పరీక్షకు 52786 మంది పోటీ

-15644 కానిస్టేబుల్ పోస్టులకు 90488 మంది పోటీ

-614 ఆబ్కారీ కానిస్టేబుళ్లకు 59325 మంది పోటీ

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ), కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నియామక ప్రక్రియలో భాగంగా ప్రిలిమినరీ ఎగ్జామ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు గతేడాది డిసెంబర్ 8న ప్రారంభమైన ఫిజికల్ ఈవెంట్స్ నేటితో ముగిశాయి. అయితే ఈవెంట్స్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 2,07,106 మంది అభ్యర్థులు హాజరు కాగా, 1,11,209 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 53.70 శాతం మంది క్వాలిఫై అయ్యారు. 2018-19లో జరిగిన రిక్రూట్‌మెంట్‌తో పోల్చితే, ఇప్పుడు అదనంగా 5.18 శాతం మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. 554 ఎస్సై పోస్టులకు తుది రాత పరీక్షకు 52786 మంది పోటీ పడుతున్నారు. 15644 కానిస్టేబుల్ పోస్టులకు 90488 మంది పోటీ పడనున్నారు. 614 ఆబ్కారీ కానిస్టేబుళ్లకు 59325 మంది పోటీ పడుతున్నారు. మార్చి రెండో వారం నుంచి ఏప్రిల్ మూడో వారం వరకు తుది అర్హత పరీక్షలు జరగనున్నాయి.ఇక మార్చి 12 నుంచి ఎస్ఐ, కానిస్టేబుల్ మెయిన్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న సివిల్ ఎస్ఐ నియామక పరీక్షలు జరుగనున్నాయి. ఏప్రిల్ 23న అన్ని రకాల కానిస్టేబుల్ పోస్టులకు మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుంది. హాల్‌టికెట్లను ఎప్పటినుంచి డౌన్‌లోడ్ చేసుకోచ్చనే విషయాన్ని త్వరలో ప్రకటిస్తామని బోర్డు వెల్లడించింది.

పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ ఫిర్యాదు

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్ లోకి జంప్ అయిన 12 మంది ఎమ్మెల్యేలపై ఇన్నాళ్లకు తెలంగాణ పీసీసీ దృష్టి పెట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మల్లు భట్టి విక్రమార్క, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రలోభాలకే 12 మంది ఎమ్మెల్యేలు పార్టీ

ఆహ్వానం!

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో

దర్పణం సాహిత్య వేదిక నిర్వహణలో

ఆధునిక లఘు కవితా ప్రక్రియల్లో సత్యవీణ మొండ్రేటి గారు రాసిన

'సత్యవాక్కులు' గ్రంథ ఆవిష్కరణ

08.01.2023, మధ్యాహ్నం: 1 గం.

మొదటి అంతస్తు, రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాదు

ముఖ్యఅతిథి, ఆవిష్కర్త: డా. ఏనుగు నరసింహారెడ్డి గారు, ప్రముఖ కవి, విమర్శకులు
అదనపు కలెక్టరు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

సభాధ్యక్షులు: డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు, అధ్యక్షులు, దర్పణం సాహిత్య వేదిక

విశిష్ట అతిథులు: పాలడుగు సరోజినీదేవి గారు, సంయిక్త సందాలకులు, పాఠశాల విద్యాశాఖ
డా. రాధాశ్రీ గారు, ప్రముఖ కవి

పుస్తక సమీక్ష: డా. దీపక్ న్యాతి గారు, ప్రముఖ కవి, రచయిత, నంది అవార్డు గ్రహీత

ఆత్మీయ అతిథులు: సాధనాల వేంకట స్వామి నాయుడు గారు, సినీ గీత రచయిత
గోపాల్ ఆచార్య గారు.సినీ సంగీత దర్శకులు
గంటా మనోహర్ రెడ్డి గారు, ప్రముఖ కవి, రచయిత
కందూర్ చంద్రప్రకాష్ గుప్తా గారు, రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఎస్.బి.వి.
బొగ్గవరపు బ్రహ్మానందం గారు, వ్యవస్థాపకులు, 'విశ్వజనని ఫౌండేషన్'
వెనిశెట్టి రవికుమార్ గారు, 'రోల్ మోడల్' జాతియ పురస్కార గ్రహీత

కవయిత్రి స్పందన: సత్యవీణ మొండ్రేటి గారు

ప్రారంభ ఉపన్యాసం: డా. చీదెళ్ళ సీతాలక్ష్మి గారు, ప్రధాన కార్యదర్శి, దర్పణం సాహిత్య వేదిక

ఆహ్వానం: ముదిగొండ సంతోష్ గారు, ఉపాధ్యక్షులు, దర్పణం సాహిత్య వేదిక

వందన సమర్పణ: నక్క హరికృష్ణ గారు, కార్యదర్శి, దర్పణం సాహిత్య వేదిక

సభ ప్రారంభానికి ముందు దర్పణం సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు రామకృష్ణ చంద్రమౌళి గారు, కవయిత్రి రాధా కుసుమ గారు కవి సమ్మేళనం నిర్వహిస్తారు.

-సమావేశకర్త

డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

ప్రధాన కార్యదర్శి, దర్పణం సాహిత్య వేదిక

వైవిధ్య భరితం విశ్వ మానవాళి చరితం

మనిషి సంఘజీవి. విశ్వ మానవాళి శాంతియుత సహజీవనానికి, ఆనందమయ అనుభవాలకు, సుస్థిరాభివృద్ధి గమనానికి దోహదపడే అంశాలు అనేకం ఉన్నాయి. ప్రపంచ దేశాలు నిరంతర అభివృద్ధి పథంలో నడవడానికి అనేక ప్రభుత్వ పథకాలు, పలు సంస్థలు ప్రయాస పడుతున్నాయి. ప్రపంచ దేశాల జనాభా, సామాజిక ఆర్థిక స్థితిగతులు, సంపన్నులు, భాషలు, వయో విభజనలు, పోషకాహార లభ్యతలు, మతాలు లాంటి అనేక ముఖ్య అంశాల వివరాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ప్రపంచ జనాభా విభజన:

నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 235 దేశాల్లో జనాభా 8 బిలియన్లు (800 కోట్లు) ఇటీవలే దాటింది. ఇందులో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో చైనా జనాభా 145.3 కోట్లు, ఇండియా జనాభా 141.4 కోట్లు, యూయస్ జనాభా 33.25 కోట్లు, ఇండోనేషియా జనాభా 28.1 కోట్లు, పాకిస్థాన్ 23.16 కోట్లతో జనాభా జాబితాలో ముందు వరుసన ఉన్నాయి.

ప్రపంచ జనాభా వయో, ఉద్యోగ ఉపాధుల విభజన:

ప్రపంచ జనాభాలో 200 కోట్ల జనాభా 15 ఏండ్ల లోపు పిల్లలు, 140 కోట్ల వ్యవసాయ శ్రామిక వర్గాలు, 170 కోట్ల సేవారంగ కార్మికులు ఉన్నారు. ప్రపంచ జనాభాలో 14 ఏండ్ల లోపు పిల్లలు 28 శాతం, 15 నుంచి 64 ఏండ్ల లోపు వయస్సు కలిగిన జనాభా 66 శాతం, 65 ఏండ్లు దాటిన వయోవృద్ధుల జనాభా 8 శాతం ఉన్నది. విశ్వ వ్యాప్తంగా 80 కోట్ల పారిశ్రామిక ఉద్యోగులు, 58 కోట్ల వయో వృద్ధులు (64 ఏండ్లు దాటిన వారు), 43 కోట్ల నిరుద్యోగులు, 58.2 కోట్ల ఔత్సాహిక వ్యాపార వేత్తలు ఉన్నారు.

ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 80 ట్రిలియన్ డాలర్లు దాటింది. అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల్లో 25.35 ట్రిలియన్ డాలర్లతో అమెరికా, 19.9 ట్రిలియన్ డాలర్లతో చైనా, 4.9 ట్రిలియన్ డాలర్లతో జపాన్, 4.25 ట్రిలియన్ డాలర్లతో జర్మనీ, 3.93 ట్రిలియన్ డాలర్లతో ఇండియా అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో 50 కోట్ల డాలర్ల ధనవంతులు ఉండగా, అమెరికాలో 1830, చైనాలో 490, జర్మనీలో 43. జపాన్‌లో 39 కోట్ల బడా బాబులు ఉన్నారు.

ప్రపంచ జనాభా – సామాజిక అంశాలు:

ప్రపంచ మానవాళిలో 50 శాతం స్త్రీలపై, 50 శాతం పురుషులు ఉండగా, 55 శాతం పట్టణవాసులు, 45 గ్రామీణులు ఉన్నారు. విశ్వ జనాభాలో 60 శాతం ఆసియా, 15 శాతం ఆఫ్రికా, 11 శాతం యూరోప్, 09 శాతం దక్షిణ అమెరికా, 5 శాతం ఉత్తర అమెరికన్లు ఉన్నారు. ప్రపంచ దేశాల్లో ఇండ్లు లేని వారు 23 శాతం, 17 శాతం నిరక్షరాస్యులు, 7 శాతం డిగ్రీ పూర్తి చేసిన జనాభా, 30 శాతం ఇంటర్నెట్ వినియోగదారులు, 75 శాతం ఫోన్ కలిగిన వినియోగదారులు ఉన్నారు. ప్రపంచ మానవాళిలో 87 శాతం జనాభాకు సురక్షిత తాగు నీరు అందడం లేదని, రోజుకు 2 డాలర్ల కన్న తక్కువ సంపాదన కలిగి దారిద్ర్య రేఖకు దిగువన 48 శాతం పేదలు ఉన్నారు.

ప్రపంచ భాషలు:

నేడు ప్రపంచవ్యాప్తంగా 7,117 భాషలను ప్రజలు వాడుతున్నారు. ప్రపంచ జనాభాలో సగం మంది 23 భాషలను మాత్రమే మాట్లాడుతున్నారు. భాషల్లో 12.3 శాతం మాండరిన్ చైనీస్, 6 శాతం స్పానిష్, 5.1 శాతం ఇంగ్లీష్, 5.1 శాతం అరాబిక్, 3.5 శాతం హిందీ, 3 శాతం అరాబిక్, 3 శాతం బెంగాలీ, 3 శాతం పోర్చుగీస్, దాదాపు 45 శాతం ఇతర భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు.

పోషకాహార లభ్యత:

ప్రపంచవ్యాప్తంగా పోషకాహారం లభిస్తున్న జనాభా 63 శాతం ఉండగా, 21 శాతం స్థూలకాయాలు, 15 శాతం పోషకాహార లోపం, 1 శాతం ఆకలి చావుల దశలో ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి.

ప్రపంచవ్యాప్త మతాలు:

ప్రపంచవ్యాప్తంగా 12 మతాలకు చెందిన జనాభాలో 33 శాతం క్రిస్టియన్లు, 14 శాతం హిందువులు, 7 శాతం బుద్ధిస్టులు, 24 శాతం ఇతర మతస్థులు ఉన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు:

మార్కెట్ క్యాపిటలైజేషన్ వివరాల ప్రకారం 10 పెద్ద బహుళ జాతి కంపెనీల్లో ఆపిల్ (2508 బిలియన్ డాలర్లు), సౌధీ అరామ్కో (2170 బిలియన్ డాలర్లు), మైక్రోసాఫ్ట్ (1,910 బిలియన్ డాలర్లు), అల్ఫాబెట్ (1,412 బిలియన్ డాలర్లు), అమెజాన్ (1,298 బిలియన్ డాలర్లు), టెస్లా (847 బిలియన్ డాలర్లు), బెర్క్‌షైర్ హాత్‌వే, యునైటెడ్ హెల్త్, మెటా, జాన్సన్ జాన్సన్ కంపెనీలు ఉన్నాయి.

యువ భారత్ – శ్రేష్ఠ భారత్:

భారత దేశం జనాభాలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ 2023లో అత్యంత జనాభా కలిగిన దేశంగా చైనా జనాభాను అధిగమించనున్నది. జనాభాలో ముందున్న భారతం ఇతర అంశాల్లో జపాన్ లాంటి చిన్న దేశాల కన్న అభివృద్ధిలో తక్కుల స్థానంలో ఉండడం విచారకరం. ప్రపంచవ్యాప్తంగా 15 – 24 ఏండ్ల లోపు యువత 120 కోట్లు ఉన్నట్లు అంచనా వేశారు. 81 కోట్ల యువ జనాభా (66 శాతం జనాభా) కలిగిన భారతంలో 13 – 35 వయస్సు పరిధిలో 40 శాతం యువత ఉన్నది. భారత యువత ఒక్కొక్కరు నైపుణ్య నెలవు అయితే రానున్న రోజుల్లో ఇండియా అగ్రరాజ్యాల సరసన నిలబడడానికి ఎంతో సమయం పట్టదు. "మేరా భారత్ మహాన్" నివాదాన్ని రుజువు చేయడానికి ప్రతి ఒక్కరం కంకణ బద్ధులం అవుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రధాని మోదీ తో సత్య నాదెళ్ల భేటి

– సుస్థిర, సమ్మిళిత ఆర్థికాభివృద్ధి గురించి చర్చ

న్యూఢిల్లీ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్య నాదెళ్ల గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో సమావేశమయ్యారు. డిజిటలైజేషన్ ద్వారా జరుగుతున్న సుస్థిర, సమ్మిళిత ఆర్థికాభివృద్ధి గురించి చర్చించారు. ఈ వివరాలను సత్య నాదెళ్ల ట్విటర్ వేదికగా తెలిపారు. లోతైన అవగాహన కలిగేవిధంగా జరిగిన సమావేశం పట్ల సత్య నాదెళ్ల సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ పరివర్తన ద్వారా సుస్థిర, సమ్మిళిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడం స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. డిజిటల్ ఇండియా విజన్ సాకారమయ్యేందుకు సహకరించడానికి, ప్రపంచానికి దివిటీగా నిలిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సత్య నాదెళ్ల అంతకుముందు మీడియాతో మాట్లాడుతూ, భారత దేశ డిజిటల్ ఎకోసిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు. డిజిటల్ పబ్లిక్ గూడ్స్‌లో దేశం ముందంజలో ఉండటాన్ని చూడటం చాలా గొప్పగా ఉందన్నారు. భారత దేశం ఉందంటే , దానికొక ప్రత్యేకత ఉంటుందని చెప్పారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను భారత దేశం వివేకవంతమైన, విజ్ఞానదాయకమైన విధానంలో నిర్మిస్తోందని ప్రశంసించారు. కృత్రిమ మేధాశక్తి గల వేదికల అభివృద్ధిలో భారత దేశం ప్రధాన పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. వంటి విస్తృత లాంగ్వేజి మోడల్ – బేస్డ్ ఏఐ టెక్నాలజీలు భవిష్యత్తులో చాలా చాలా ముఖ్యమైనవి అవుతాయన్నారు. అయితే ఈ ప్లాట్‌ఫామ్స్‌ను ప్రజలు సరైన విధంగా ఉపయోగించుకోవాలన్నారు. అదే సమయంలో వీటివల్ల ఉద్యోగుల తొలగింపు, బిజినెస్ మోడల్స్‌లో మార్పులు వంటివాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. నాలుగు రోజుల భారత పర్యటనలో భాగంగా సత్య నాదెళ్ల బుధవారం విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ తో సమావేశమయ్యారు. ఇరువురు డిజిటల్ గవర్నెన్స్, భద్రత గురించి చర్చించారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు.. ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 6:ప్రయాణికులు రద్దీని దృష్టిలో ఉంచుకుని రాజధానిలో విజయవాడ తర్వాత కీలకమైన గుంటూరు రైల్వే డివిజన్ నుంచి సంక్రాంతిని పురస్కరించుకుని ప్రత్యేక రైళ్ళను నడపనున్నారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను గుంటూరు డివిజనల్ రైల్వే అధికారులు వెల్లడించారు.

సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, వికారాబాద్ నుంచి ఈ ప్రత్యేక రైళ్లు గుంటూరు మీదుగా నరసాపూర్, మచిలీపట్నం, కాకినాడ టౌన్‌కి వెళతాయి.

ప్రయాణీకులు పీఆర్ఎస్ కౌంటర్లతో పాటు– ఐఆర్‌సీటీ–సీ, యాప్‌వెబ్‌సైట్‌లో రిజర్వుడ్ టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోవచ్చు. జనరల్ బోగీలలో ప్రయాణించదలచిన వారు రైల్వేస్టేషన్లలో టిక్కెట్ కౌంటర్ల వద్ద రద్దీ దృష్ట్యా యూటీఎస్ మొబైల్ యాప్‌ని వినియోగించి బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ప్రత్యేక రైళ్ళ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఈ నెల 9న నెంబరు. 07039 సికింద్రాబాద్ – కాకినాడ టౌన్, 10న నెంబరు. 07040 కాకినాడ టౌన్ – వికారాబాద్, 11న నెంబరు 07041 వికారాబాద్ – నరసాపూర్, నెంబరు. 07035 సికిందాబ్రాద్ – కాకినాడ టౌన్, 12న నెంబరు. 07042 నరసాపూర్ – సికింద్రాబాద్, నెంబరు. 07036 కాకినాడ టౌన్ – వికారాబాద్, 13న నెంబరు 07037 వికారబాద్ – కాకినాడ టౌన్, నెంబరు 07023 సికింద్రాబాద్ – నరసాపూర్, 14న నెంబరు 07038 కాకినాడ టౌన్ – సికింద్రాబాద్, నెంబరు 07024 నరసాపూర్ ? సికింద్రాబాద్, 15న నెంబరు. 07031 సికింద్రాబాద– కాకినాడ టౌన్, 16న నెంబరు. 07027 సికింద్రాబాద్ –కాకినాడ టౌన్, నెంబరు. 07032 కాకినాడ టౌన– వికారాబాద్, 17న నెంబరు .07028 కాకినాడ టౌన్ – సికింద్రాబాద్, నెంబరు 07033 వికారాబాద్ – కాకినాడ టౌన్, 18న నెంబరు. 07034 కాకినాడ టౌన్ – సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లని నడపనున్నారు. కాగా ఈ రైళ్లకు నడికుడి, సత్తెనపల్లిలో నిలుపుదల సౌకర్యం ఉన్నట్లు– చెప్పారు.

ఈ ఏడాది 'పరీక్షా పే చర్చా' కు ఆలోచనల ను ఆహ్వానించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 6:ఈ సంవత్సరం లో జరుగనున్న 'పరీక్షా పే చర్చా' సంభాషణ కార్యక్రమాని కి గాను అందరి వద్ద నుండి మరీ ముఖ్యం గా ఎగ్జాం వారియర్స్ నుండి, తల్లితండ్రుల నుండి మరియు ఉపాధ్యాయుల నుండి వారి యొక్క సూచనల ను వెల్లడించవలసిందలదంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం పలికారు.

"జీవనం తాలూకు అన్ని రంగాల ప్రజల వద్ద నుండి అందిన సూచన లు 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని మరింత గా స్మరణీయం చేసి వేశాయి. నేను మీ అందరిని, మరీ ముఖ్యం గా ఇఇలీజీఎచిజీతీతీనీతీబ ను, తల్లితండ్రుల ను మరియు గురువుల ను ఈ సంవత్సరం లో జరుగనున్న సంభాషణ కార్యక్రమాని కి గాను మీ మీ సూచనల ను వెల్లడించండంటూ ఇదే ఆహ్వానం పలుకుతున్నానుఅని పేర్కొన్నారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీస్ రాష్ట్రపతితో భేటీ

న్యూఢిల్లీ, జనవరి 6:మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ (ఎంఈఎస్)లో శిక్షణ పొందుతున్న అధికారులు ఈరోజు (జనవరి 5) రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముని కలిశారు.

ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశం ఇప్పుడే అమృత్ కాల్‌లోకి ప్రవేశించి, జి 20 ప్రెసిడెన్సీని కూడా స్వీకరించిన తరుణంలో అధికారులు ఈ సర్వీసెస్ లో చేరారని రాష్ట్రపతి అన్నారు. కొత్త ఆవిష్కరణలు, పరిష్కారాల కోసం ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్న సమయం ఇది. మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారులుగా, మీరు అన్ని రక్షణ ఆయుధాలకు, అంటే ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ, కోస్ట్ గార్డ్, ఇతర సంస్థలకు వెనుక లైన్ ఇంజనీరింగ్ మద్దతును అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. సాయుధ దళాలకు మీరు అందించే అంకితమైన ఇంజినీరింగ్ మద్దతు వారి మొత్తం పనితీరును మెరుగుపరుస్తుంది, ఏవైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి వారిని సిద్ధంగా ఉంచుతుంది... అని రాష్ట్రపతి తన ప్రసంగంలో తెలిపారు.

భవన నిర్మాణ రంగంలో యువ అధికారులుగా పర్యావరణ పరిరక్షణకు కూడా పాటుపడటం ఎంఈఎస్ అధికారుల ప్రధాన కర్తవ్యమని రాష్ట్రపతి అన్నారు. సుస్థిర అభివృద్ధి కోసం పునరుత్పాదక శక్తిని పెంచే దిశగా మనం ముందుకు సాగాలి, పెద్ద సంఖ్యలో సోలార్ ఫోటోవోల్టాయిక్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడం ద్వారా జాతీయ కార్బన్ పాదముద్రను తగ్గించడంలో ఎంఈఎస్ గొప్పగా దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రమాదకర రసాయనాల నుండి నివాసితులను రక్షించే కొత్త నిర్మాణ సామగ్రిని వారు ఆవిష్కరించగలరని, ఆమె చెప్పారు. సహజ పదార్థాలతో చుట్టుముట్టబడినప్పుడు మొత్తం మానవ శ్రేయస్సు పెరుగుతుందని రాష్ట్రపతి తెలిపారు. .

నిర్మాణ రంగం చాలా డైనమిక్‌గా ఉందని, సాంకేతికతలు చాలా వేగంగా మారుతున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఆర్థిక వృద్ధి, అభివృద్ధిలో ఈ రంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆధునిక సాధనాలను ఉపయోగించి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ఎంఈఎస్ అధికారులు ఎంతో దోహదపడతారని ఆమె అన్నారు. ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలను తమ భవిష్యత్ ప్రాజెక్ట్‌లలో ఉపయోగించుకోవాలని ఆమె వారిని కోరారు. ఇది మరింత సమర్థవంతమైన రూపకల్పన, నిర్మాణాన్నీ తక్కువ వ్యవధిలో పూర్తి చేసేలా సహాయపడుతుందని ఆమె అన్నారు.

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎంఈఎస్ మొట్టమొదటి 3డి ప్రింటెడ్ హౌస్‌లను పూర్తి చేయడం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చు, వృధాను నివారించడంలో సహాయపడే ఇలాంటి సాంకేతికతలను మరిన్ని ఉపయోగించేందుకు ప్రయత్నించాలని ఆమె ఎంఈఎస్ అధికారులను కోరారు. సాధ్యమైన చోట పదార్థాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ఆమె సూచించారు.

జైనుల భారీ ర్యాలీ .. జైనాలయాన్ని టూరిస్టు ప్లేస్ చేయొద్దని విజ్ఞప్తి

అమరావతి: జనవరి 6: ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే జైనులు , జార్ఖండ్ లోని పరమ పవిత్రమైన "శిఖర్ జీ" ఆలయ పవిత్రతను కాపాడుకొనే నిమిత్తం జార్ఖండ్ ప్రభుత్వ చర్య పట్ల నిరసన తెలుపుతూ తెనాలిలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. తెనాలి పట్టణంలోని జైనులందరూ మహిళలలు, చిన్న పిల్లలతో సహా గురు జైన్ టెంపుల్ నుండి తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సేవ్ శిఖరీ&జ అంటూ నినదిస్తూ ర్యాలీగా వెళ్ళి సబ్ కలెక్టరు గీతాంజలి శర్మకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమ 24 తీర్థంకరులలో 20మంది తీర్థంకరులు మోక్షం పొందిన జైనాలయాన్న, జార్ఖండ్ ప్రభుత్వ చర్యను దుయ్యబట్టారు.

తాము ఉపవాసముండి చెప్పులు లేకుండా నడచి పవిత్రంగా చూసుకునే జైనాలయం టూరిస్టు రిసార్ట్ చెయటం తమని ఎంతో వేదిస్తుందని, తక్షణమే జార్ఖండ్ ప్రభుత్వం ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెనాలిలోని జైనులందరూ చిన్న పిల్లలతో కలిసి కుటుంబాలతో సహా ర్యాలీలో పాల్గొనటం ప్రజలు ఆసక్తిగా గమనించారు.

సింగిల్ బెంచ్ ఆర్డర్ పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ నిరాకరణ

– టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో సీబీఐ ఎంటర్

–ఏక్షణమైనా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో సీబీఐ ఎంటరైంది. ఇప్పటికే హైకోర్టు సర్టిఫైడ్ ఆర్డర్ కాపీ సీబీఐ చేతికి అందింది. ఇప్పటికే సిబిఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించడంతో ఏక్షణమైనా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయనుంది. మరోవైపు కేసును సీబీఐకి బదిలీ చేసిన సింగిల్ బెంచ్ ఆర్డర్ పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ నిరాకరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని దుష్యంత్ దవే కోరగా శుక్రవారం నాటి విచారణ ఇంకా ఉందని ధర్మాసనం పేర్కొంది. స్టే పై ఏలాంటి నిర్ణయం ప్రకటించలేదు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. క్రైం నెంబర్ 455/2022 ఆధారంగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయనుంది. మరోవైపు సింగిల్ బెంచ్ ఆర్డర్ కాపీని సీబీఐ న్యాయనిపుణులు పరిశీలిస్తున్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో సీబీఐ మరికాసేపట్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవలే ఈ కేసులో హైకోర్టు ఆర్డర్ కాపీ బయటకు వచ్చింది. 26 కేసుల జడ్జిమెంట్లను కోట్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కేసు సీబీఐకి ఇవ్వడానికి 45 అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రెస్‌మీట్‌ను కూడా హైకోర్టు ఆర్డర్‌లో చేర్చింది. సిట్ ఉనికిని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. దర్యాప్తు సంస్థ తన పరిధి దాటి వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. కోర్టుకు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లను పబ్లిక్ చేశారని హైకోర్టు మండిపడింది. కేసీఆర్‌కు సాక్ష్యాలు ఎవరిచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని హైకోర్ట్ వ్యాఖ్యానిం చింది. దర్యాప్తు సమాచారం కేసీఆర్‌కు చేరవేతపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సిట్ దర్యాప్తు సక్రమంగా జరిగినట్లు అనిపించట్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసిన హైకోర్టు ధర్మాసనం ఎఫ్ఐఆర్ 455/2022ను సీబీఐకి బదిలీ చేసింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో బీఎల్ సంతోష్ తుషార్, జగ్గుస్వామి, శ్రీనివాస్‌ను నిందితులుగా చేర్చాలంటూ సిట్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. గతంలో సిట్ మెమోను ఏసీబీ కోర్టు రిజక్ట్ చేసింది. ఏసీబీ కోర్టు తీర్పును సిట్ హైకోర్టులో సవాల్ చేసింది. సిట్ రివిజన్ పిటిషన్‌ను కొట్టేయడంతో ఈ కేసులో కేసీఆర్ సర్కారుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చినట్లైంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి (తాండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్కరికీ రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని.. దాంతోపాటు కాంట్రాక్టులు కూడా ఇప్పిస్తామని ప్రలోభానికి గురిచేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈ కేసులో రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ, మరొకరు తిరుపతికి చెందిన సింహ యాజులు, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన సిట్‌ను ఏర్పాటు చేశారు. ఆరుగురు పోలీస్ ఉన్నతాధికారులతో ఆరుగురు సభ్యులుగా సిట్ ఏర్పాటైంది. నల్గొండ ఎస్పీ రాజేశ్వరి, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, శంషాబాద్ డీసీపీ జగదేశ్వర్‌రెడ్డి, మొయినాబాద్ సీఐ లక్ష్మిరెడ్డిలను సిట్ సభ్యులుగా ఎంపిక చేశారు.

తిరువనంతపురంలో 29 మొబైల్ వెటర్నరీ యూనిట్లు

న్యూఢిల్లీ, జనవరి 6:కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా కేరళలోని పశువుల పెంపకందారుల ప్రయోజనాల కోసం ఒక విశేషమైన చర్యగా జనవరి 5న తిరువనంతపురంలో 29 మొబైల్ వెటర్నరీ యూనిట్లు, కేంద్రీకృత కాల్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. ఈ ఓఎజలు ఏకరీతి హెల్ప్‌లైన్ నంబర్ 1962తో కేంద్రీకృత కాల్ సెంటర్ ద్వారా ఆపరేట్ అవుతుంది. ఇది పశువుల పెంపకందారులు / జంతువుల యజమానుల నుండి కాల్‌లను స్వీకరిస్తుంది. పశువైద్యుడు అత్యవసర స్వభావం ఆధారంగా అన్ని కేసులకు ప్రాధాన్యత ఇస్తారు. రైతు ఇంటి వద్ద హాజరు కావడానికి వాటిని సమీపంలోని ఎంవియు కి పంపుతారు.

ఎంవియు లు రోగ నిర్ధారణ చికిత్స, టీకా, కృత్రిమ గర్భధారణ, చిన్న శస్త్రచికిత్స జోక్యాలు, ఆడియో–విజువల్ ఎయిడ్స్, ఎక్స్టెన్షన్ సేవలను సుదూర ప్రాంతంలోని రైతులు/జంతువుల యజమానులకు వారి ఇంటి వద్దకే అందజేస్తాయి.

ఎంవియులు వెటర్నరీ సమస్యలకు పరిష్కారాలు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి వన్–స్టాప్ సెంటర్‌గా పనిచేస్తాయి.

గీతం కాలేజ్ గ్రౌండ్ ని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ

అధికారులు.. భారీగా మోహరించిన పోలీసులు

అమరావతి: జనవరి 6:గీతం కాలేజ్ గ్రౌండ్ ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వైజాగ్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ గ్రౌండ్ చుట్టూ రెవెన్యూ సిబ్బంది దాని చుట్టూ కంచె వేశారు. మరోవైపు, ముందు జాగ్రత్త చర్యగా అక్కడ పోలీసులను భారీగా మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎండాడ, రుషికొండ వైపు వెళ్లే మార్గాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. డీసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో పోలీసులు పహరా కాస్తున్నారు. మీడియాను కూడా కళాశాలలోకి అనుమతించకుండా పోలీసులు అడ్డుకున్నారు.

తాజా పరిణామాలపై స్పందించిన గీతం యూనివర్సిటీ యాజమాన్యం.. దీనిని ప్రభుత్వ కక్షసాధింపు చర్యగా ఆరోపించింది. భీమిలి ఆర్డీవో భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలను ఆనుకుని ఉన్న 14 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. గతంలోనే ఈ స్థలాన్ని మార్క్ చేశామని, నేడు ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకుని 5.25 ఎకరాల్లో కంచె వేసినట్టు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న భూమిలో పది చోట్ల ప్రభుత్వ భూమిగా బోర్డులు పెట్టినట్టు చెప్పారు. కంచె పనులు త్వరగా పూర్తవ్వాలన్న ఉద్దేశంతో తెల్లవారుజాము నుంచే పనలు ప్రారంభించినట్టు చెప్పారు.

జోగులాంబ డిఐజిగా ఎల్.ఎస్ చౌహాన్

మహబూబ్‌నగర్, జనవరి 6: జోగులాంబ జోన్ ? 7 డిఐజిగా ఎల్.ఎస్. చౌహాన్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన డిఐజికి ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎస్పీలు, ఏఎస్పీలు,డీఎస్పీలు పోలీసు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి జిల్లాలోని పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు.

అంతేకాక పోలీస్ వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఐదుగురు ఎస్పీలు, సిబ్బందితో కలిసి చర్చించి వారితో కలిసి పనిచేస్తూ జిల్లాల్లో, జోన్ లో పోలీస్ లు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకొని ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎస్.పి. ఆర్.వెంకటేశ్వర్లు , నాగర్కర్నూల్ ఎస్. పి మనోహర్, నారాయణపేట ఎస్. పి. ఎన్. వెంకటేశ్వలు, గద్వాల ఎస్. పి రంజాన్ రతన్ కుమార్, వివిధ జిల్లాల అదనపు ఎస్. పి లు, డీస్పీలు, ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు అధికారులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

అమరావతి: జనవరి 6:నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొణిదెల గ్రామం ఎస్సీ కాలనీలో ఉప్పుగళ్ళ పెద్ద శేషన్న రెండవ కుమార

పంజాబ్‌లోని మొహాలిలో నేషనల్ జీనోమ్ ఎడిటింగ్ & ట్రైనింగ్ సెంటర్ (ఎన్‌జిఈటిసి)ని ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జనవరి 6:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎంఒఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు పంబాబ్‌లోని మొహాలీలో గల నేషనల్ అగ్రి-ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (ఎన్ఏబిఐ)లో "నేషనల్ జీనోమ్ ఎడిటింగ్ ఉ ట్రైనింగ్ సెంటర్"ని ప్రారంభించారు.

మంత్రి అదే సమయంలో 4 రోజుల అంతర్జాతీయ సదస్సు అయిన ఆహారం మరియు పోషకాహార భద్రత-ఐఫ్యాన్స్2023ను కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ అగ్రి-టెక్ స్టార్టప్‌కు భారతదేశంలో ప్రత్యేకమైన సామర్థ్యం ఉందని ఈ భావన విజయవంతం కావడానికి దేశంలోని వాటాదారులందరికీ మరింత అవగాహన అవసరమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రోత్సాహం కారణంగా భారతదేశంలో స్టార్టప్ ఉద్యమం ఊపందుకుంది మరియు 2014కి ముందు 350 మాత్రమే ఉన్న స్టార్ట్‌ప్‌ల సంఖ్య ఇప్పుడు 80,000 స్టార్టప్‌ల సృష్టికి దారితీసిందని ఆయన అన్నారు.

వ్యవసాయం మరియు బయోటెక్‌లలో కూడా సమానంగా మరియు దామాషాగా ఈ స్టార్ట్‌అప్‌ల సంఖ్య ప్రతిబింబించాలి. ఎందుకంటే ఈ ప్రాంతం ఇంకా పూర్తిగా అన్వేషించబడలేదు మరియు భారతీయ పారిశ్రామికవేత్తలు మరియు యువత ప్రయోజనం పొందలేదు. దీంతో అగ్రి టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో లాభదాయకమైన జీవనోపాధి మరియు ఆదాయ మార్గాల గురించి అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.

"నేషనల్ జీనోమ్ ఎడిటింగ్ ఉ ట్రైనింగ్ సెంటర్" (ఎన్‌జిఈటిసి) ఈరోజు ప్రారంభించబడింది, ఇది సిఆర్ఐఎస్‌పిఆర్-సిఎఎస్‌తో సహా వివిధ జీనోమ్ ఎడిటింగ్ పద్ధతులను స్వీకరించడానికి ప్రాంతీయ అవసరాలను తీర్చడానికి జాతీయ వేదికగా ఉపయోగపడే ఒక రూఫ్ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సదుపాయం. ఇది యువ పరిశోధకులకు శిక్షణ మరియు మార్గనిర్దేశాన్ని అందించడం ద్వారా వారికి దాని పరిజ్ఞానం మరియు పంటలలో అనువర్తనాన్ని అందిస్తుంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మంచి పోషకాహారం మరియు మారుతున్న పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను మెరుగుపరచడం ఒక ముఖ్యమైన సవాలు. జీనోమ్ ఎడిటింగ్ అనేది పంటలలో కావలసిన టైలర్ మేడ్ లక్షణాలను అందించడానికి భారతీయ పరిశోధనలు స్వీకరించగల మంచి సాంకేతికత. అరటి, వరి, గోధుమ, టమోటా, మొక్కజొన్న మరియు మిల్లెట్‌లతో సహా విస్తారమైన పంటలకు జన్యు సవరణ సాధనాలను ఎన్ఏబిఐ అందించగలదు.

ఆహార మరియు పోషకాహార భద్రతపై అంతర్జాతీయ సదస్సు (ఐఫ్యాన్స్-2023)ని నేషనల్ అగ్రి ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఏబిఐ), సెంటర్ ఫర్ ఇన్నోవేటివ్ అండ్ అప్లైడ్ బయోప్రాసెసింగ్ (సిఐఏబి), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ బయోటెక్నాలజీ (ఎన్ఐపిబి) మరియు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ మరియు బయోటెక్నాలజీ (ఐసిజీఈబి)లు మొహాలిలోని ఎన్ఏబిఐలో సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దేశంలో మారుతున్న వాతావరణంలో జీనోమ్ ఎడిటింగ్ దేశం యొక్క ఆహారం మరియు పోషకాహార భద్రతను ఎలా పెంపొందించగలదో 4 రోజుల సదస్సు మేధోమథనం చేస్తుంది. కాన్ఫరెన్స్‌లో 15 వేర్వేరు దేశాల నుండి అనేక మంది స్పీకర్‌లతో బహుళ సెషన్‌లు ఉంటాయి. వారు మొక్కల శాస్త్రాల్లో వారి పరిశోధన ఫలితాలను, అనుభవాలను పంచుకుంటారు. ఈ సమావేశం కొత్త సవాళ్లు మరియు కొత్త ఆలోచనలను తీసుకువస్తుంది మరియు వివిధ దేశాల్లోని ప్రయోగశాలల మధ్య కొత్త పరిశోధన సహకారాలను పెంపొందించడానికి ఒక వేదికగా కూడా పని చేస్తుంది.

వ్యవసాయం, ఆహారం మరియు పోషకాహారం బయోటెక్నాలజీ మరియు జీనోమ్ ఎడిటింగ్ రంగాలలో అంతర్జాతీయ నిపుణులు మరియు యువ పరిశోధకులను ఒకచోట చేర్చాలని ఈ సమావేశం భావిస్తుంది. ఆహారం మరియు పోషకాహార భద్రత అనేది ప్రపంచ డిమాండ్ అనే వాస్తవాన్ని పరిగణలోకి తీసుకుని యువ విద్యార్థులు మరియు పరిశోధకులను ప్రేరేపించడానికి సదస్సు యొక్క థీమ్ సంబంధితంగా ఉంది. సిఆర్ఐఎస్‌పిఆర్-కాస్9ని ఉపయోగించి జన్యు సవరణ వంటి అధునాతన బయోటెక్నాలజీ సాధనం ఈ లక్ష్యాలను స్థిరమైన పద్ధతిలో సాధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 500 మందికి పైగా ఈ సదస్సు కోసం నమోదు చేసుకున్నారు. వీరితో పాటు ఈ నాలుగు రోజుల్లో 80 మంది వక్తలు (40 అంతర్జాతీయ మరియు 40 జాతీయ) తమ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పంచుకుంటారు.

ఎన్ఏబిఐ అనేది డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో వ్యవసాయం ఆహారం మరియు పోషకాహార బయోటెక్నాలజీ ఇంటర్‌ఫేస్‌లో పరిశోధన కార్యకలాపాలపై దృష్టి సారించే ఆదేశంతో కూడిన జాతీయ సంస్థ. జీనోమ్ ఎడిటింగ్ అనేది సైట్ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనలు/మార్పులకు కారణమయ్యే కీలకమైన సాధనం. తద్వారా ముఖ్యమైన పంట లక్షణాలను అభివృద్ధి చేయవచ్చు. ఈ ఉత్పరివర్తనలు ప్రకృతి వంటి ఉత్పరివర్తనాలను అనుకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి మరియు జన్యువులో నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉంటాయి. ప్రస్తుత వాతావరణ దృష్టాంతంలో, అభివృద్ధి చెందుతున్న మెరుగైన పోషకాహారం మరియు మారుతున్న పర్యావరణ స్థితికి సహనం కోసం ఒక ముఖ్యమైన సవాలు. జీనోమ్ ఎడిటింగ్ అనేది పంటలలో కావలసిన టైలర్ మేడ్ లక్షణాలను అందించడానికి భారతీయ పరిశోధనలు స్వీకరించగల మంచి సాంకేతికత. ఎన్ఏబిఐ జీనోమ్ ఎడిటింగ్ సాధనాలను ఉపయోగించగల సామర్థ్యాన్ని ఇది చూపించింది. అరటి, వరి, గోధుమ, టమోటా మరియు మిల్లెట్‌తో సహా విస్తారమైన పంటలకు జీనోమ్ ఎడిటింగ్ సాధనాలను ఇది విస్తరించవచ్చు.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు మళ్లీ చట్ట సభలకు రాకుండా న్యాయ పోరాటం

పరిపాలనపై దృష్టి పెట్టకుండా కేసీఆర్ పార్టీ ఫిరాయింపులపై దృష్టి
పరిపాలనపై దృష్టి పెట్టాలని అసెంబ్లీలో భట్టి చెప్పినా కేసీఆర్ బుద్ధి మార్చుకోలేదు
-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు మళ్లీ చట్ట సభలకు రాకుండా కాంగ్రెస్ న్యాయ పోరాటం చేస్తుందని ఆ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిస్పష్టం చేశారు. కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్ లోకి జంప్ అయిన 12 మంది ఎమ్మెల్యేల పై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత పరిపాలనపై దృష్టి పెట్టకుండా కేసీఆర్ పార్టీ ఫిరాయింపులపై దృష్టి పెట్టారు. టీడీపీలో గెలిచిన తలసాని కి మంత్రి పదవి ఇచ్చారు. 2018లో 88 శాసనసభ సభ్యులు గెలిచారు. ప్రజలకు ఇష్టం ఉన్నా లేకపోయినా కేసీఆర్‌కి సంపూర్ణ మెజారిటీ ఇచ్చారు. కానీ పాత నేరగాళ్లలా పార్టీ ఫిరాయింపులనే కేసీఆర్ కొనసాగించారు. సీఎల్పీ లీడర్‌గా దళిత నాయకుడు ఉంటే 12 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. పరిపాలనపై కేసీఆర్ దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క అసెంబ్లీలో చెప్పినా కేసీఆర్ బుద్ధి మార్చుకోలేదు. అలాగే స్పీకర్‌కి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. 18 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మంది బీఆర్ఎస్‌లో చేరుతూ కాంగ్రెస్ విలీనం లేఖ ఇచ్చారు. దీనిపై కాంగ్రెస్ ఫిర్యాదు చేస్తే కనీసం స్పీకర్ పట్టించుకోలేదు. పైగా సబితా ఇంద్రారెడ్డి కి కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చారు. మిగతా వారికి లంచాలు ఇచ్చి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. లంచం తీసుకుంటే శిక్షార్హులు. పైలెట్ రోహిత్‌రెడ్డి, హర్ష వర్ధన్, రేగా కాంతారావు కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లోకి పోయారు. నలుగురు ఎమ్మెల్యేలు అమ్ముడు పోవడానికి సిద్ధమయ్యారు. మొయినాబాద్ ఘటనలో లంచం ఇచ్చినా... తీసుకున్న నేరమే. తెలంగాణ పోలీస్ విభాగం విచారణ చేసిన అంశాలను కేసీఆర్‌కు ఇచ్చారు. తెలంగాణ పోలీసులపై నమ్మకం లేదని బీజేపీ పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలు సత్యహరిచంద్రులు అని కేసీఆర్ మీడియా సమావేశం పెట్టి చెప్పారు. ముఖ్యమంత్రి మాత్రం తన ప్రమాణాన్ని ఉల్లంఘించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై కూడా ప్రశ్నించకుండా కుట్ర చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేశాం. లబ్ది పొందిన అంశాలను కూడా సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే సీబీఐ విచారణ చేపట్టాలి. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేస్తాం." అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

జల సంరక్షణ అంశంపై రాష్ట్రాల మంత్రుల ఒకటో అఖిల భారతీయ వార్షిక సమావేశాన్ని ఉద్దేశించి వీడియో సందేశం

న్యూఢిల్లీ, జనవరి 6:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో సందేశం మాధ్యం ద్వారా జల సంరక్షణ అంశం పై రాష్ట్రాల మంత్రుల ప్రథమ అఖిల భారతీయ వార్షిక సమ్మేళనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. 'వాటర్ విజన్ ఏ 2047' అనేది ఈ సమావేశం యొక్క ఇతివృత్తం గా ఉంది. నిరంతర అభివృద్ధి మరియు మానవ వికాసం కోసం జల వనరుల ను వినియోగం లోకి తెచ్చుకొనేందుకు అనుసరించవలసిన మార్గాల ను గురించి ముఖ్య విధాన రూపకర్తల కు ఒక వేదిక ను అందించాలి అనేది ఈ సమావేశం యొక్క ఉద్దేశ్యం గా ఉంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, జల సురక్ష సంబంధి రంగాల లో భారతదేశం చేసినటువంటి కృషి అపూర్వమైంది అని చెప్పడం ద్వారా జల మంత్రుల ప్రథమ అఖిల భారతీయ సమ్మేళనాని కి గల ప్రాముఖ్యాన్ని స్పష్టం చేశారు. మన రాజ్యాంగ వ్యవస్థ లో నీటి కి సంబంధించిన అంశం రాష్ట్రాల నియంత్రణ లోకి వస్తోందని, మరి జల సంరక్షణ దిశ లో రాష్ట్రాలు చేపట్టే ప్రయాస లు దేశం యొక్క సామూహిక లక్ష్యాల ను సాధించుకోవడం లో ఎంతగానో సహాయకారి కాగలుగుతాయి అని ప్రధాన మంత్రి అన్నారు. "అమృత కాలం తాలూకు రాబోయే 25 సంవత్సరాల యాత్ర లో వాటర్ విజన్ ఏ 2047 అనేది ఒక ముఖ్యమైనటువంటి పార్శ్వం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి 'సమగ్ర ప్రభుత్వం" మరియు 'సంపూర్ణ దేశం' ల తాలూకు తన దృష్టికోణాన్ని పునరుద్ఘాటిస్తూ, ప్రభుత్వాలు అన్నీ కూడాను ఒక వ్యవస్థ లాగా పని చేయాలి. దీని లో భాగం గా రాష్ట్ర ప్రభుత్వాల లోని విభిన్న మంత్రిత్వ శాఖ లు.. ఉదాహరణ కు తీసుకొంటే జల మంత్రిత్వ శాఖ, సేద్యపు నీటిపారుదల మంత్రిత్వ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, గ్రామీణ మరియు పట్టణ అభివృద్ధి, విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ ల మధ్య నిరంతరం సంపర్కం మరియు చర్చ లు చోటు చేసుకొంటూ ఉండాలి అని నొక్కిచెప్పారు. ఈ విభాగాల దగ్గర ఒకదాని తో మరొకదానికి సంబంధించిన సమాచారం మరియు డాటా ఉందీ అంటే అప్పుడు ప్రణాళిక రచన లో తోడ్పాటు లభిస్తుంది అని కూడా ఆయన అన్నారు.

సాఫల్యం అనేది ఒక్క ప్రభుత్వ ప్రయాసల నుండే సిద్ధించదు అని ప్రధాన మంత్రి వివరిస్తూ, సార్వజనిక సంఘాల, సామాజిక సంఘాల, నాగరిక సమాజాల యొక్క పాత్ర కు కూడా ప్రాముఖ్యం ఉంటుంది అన్నారు. జల సంరక్షణ కు సంబంధించిన ప్రసార ఉద్యమాల లో ఇవి గరిష్ఠ స్థాయి లో పాలుపంచుకోవాలి అని ఆయన సూచించారు. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వం యొక్క జవాబుదారుతనం తరిగిపోదు, అంతేకాకుండా, దీనికి అర్థం కర్తవ్యాన్ని అంతటి ని ప్రజల పైనే వేసేయాలి అని కూడా కాదు అని ప్రధాన మంత్రి వివరించారు. ప్రజల భాగస్వామ్యం పరం గా కలిగే అతి ప్రధానమైన ప్రయోజనం ఏమిటి అంటే అది చైతన్యం. ఈ యొక్క ప్రచార ఉద్యమం లో భాగం గా సాగుతున్న ప్రయాసల ను గురించి, మరి దీనికి వెచ్చిస్తున్న డబ్బును గురించి ప్రజల లో ఒక అవగాహన ను ఏర్పరచడమే ప్రజల భాగస్వామ్యం తాలూకు సిద్ధించే అతి పెద్ద ప్రయోజనం అని కూడా ఆయన అన్నారు. "ఒక ప్రచార ఉద్యమం తో ప్రజలు ముడిపడతారో, వారికి జరుగుతున్న పని ఎంత గంభీరమైందో తెలిసి వస్తుంది. దీనితో ప్రజల లో ఏదైనా పథకం , లేదా ప్రచార ఉద్యమం పట్ల యాజమాన్య భావన కూడా ఏర్పడుతుంది" అని ఆయన అన్నారు

ప్రధాన మంత్రి స్వచ్ఛ్ భారత్ అభియాన్ ను ఒక ఉదాహరణ గా చెబుతూ, "ప్రజలు ఎప్పుడైతే స్వచ్ఛ్ భారత్ అభియాన్ లో చేతులు కలిపారో, మరి వారందరి లో ఒక చేతన మేలుకొంది" అని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల ప్రయాసల కు ప్రధాన మంత్రి ఖ్యాతి ని కట్టబెడుతూ, చెత్త ను తొలగించడానికి తగ్గ వనరుల ను సమీకరించడం కావచ్చు, అనేకమైన జల శుద్ధి ప్లాంటుల ను నిర్మించడం కావచ్చు, లేదా టాయిలెట్ లను నిర్మించడం కావచ్చు.. ప్రభుత్వం అనేక కార్యక్రమాల ను చేపట్టింది; కానీ, మలిన పదార్థాలను పూర్తి గా తొలగించివేయాలి అని ప్రజలు నిర్ణయించుకొన్నప్పుడే ఈ ప్రచార ఉద్యమం యొక్క సాఫల్యం సునిశ్చితం అయింది అని ప్రధాన మంత్రి అన్నారు. జల సంరక్షణ దిశ లో ప్రజలు ముందుకు రావాలి అనేటటువంటి ఆలోచన ను రేకెత్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఏదైనా ఒక విషయం లో జాగరూకత ఏర్పడింది అంటే దాని ప్రభావం ఎంత గానో ఉంటుందని ఆయన అన్నారు.

"మనం "జల జాగరూకత ఉత్సవాల ను" నిర్వహించడం గాని, లేదా స్థానికం గా ఏర్పాటు అయ్యే సంతల లో జల జాగరూకత కు సంబంధించినటువంటి ఒక కార్యక్రమాన్ని తలపెట్టడం గాని చేయవచ్చు" అని ప్రధాన మంత్రి సూచించారు. పాఠశాలల్లో పాఠ్యాంశాల మొదలుకొని కార్యకలాపాల వరకు నవీన పద్ధతుల ద్వారా యువ తరాని కి ఈ అంశం పై అవగాహన ను అందించవలసిన అవసరం ఉంది అని ఆయన నొక్కి చెప్పారు. దేశం లో ప్రతి జిల్లా లో 75 అమృత సరోవరాల నిర్మాణం కొనసాగుతున్నది. దీనిలో భాగం గా, ఇప్పటి వరకు 25 వేల అమృత సరోవరాలు రూపుదాల్చాయి అని ప్రధాన మంత్రి వెల్లడించారు. సమస్యల ను గుర్తించడం మరియు పరిష్కారాల ను కనుగొనడం కోసం సాంకేతిక విజ్ఞానాన్ని, పరిశ్రమ ను మరియు స్టార్ట్-అప్స్ ను సంధానించవలసిన అవసరాన్ని గురించి ఆయన తెలియ జెప్పారు. ఈ పని లో జియో-సెన్సింగ్ మరియు జియో-మేపింగ్ ల వంటి సాంకేతికత లు ఎంతగానో సాయపడగలుగుతాయి అని ఆయన పేర్కొన్నారు. విధాన నిర్ణయాలు తీసుకొనే స్థాయిల లో నీటి కి సంబంధించిన సమస్యల ను పరిష్కరించడం కోసం ప్రభుత్వ విధానాలు మరియు అధికార యంత్రాంగం పరం గా చర్యలను తీసుకోవలసిన అవసరం గురించి అని కూడా ఆయన నొక్కిచెప్పారు.

ప్రతి కుటుంబాని కి నీటి ని సమకూర్చడం కోసం ఒక ప్రపముఖ అభివృద్ధి కొలమానం గా 'జల్ జీవన్ మిశన్' సఫలం కావడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, చాలా రాష్ట్రాలు మంచి పనిని చేశాయి. మరిన్ని రాష్ట్రాలు ఈ దిశ లో ముందుకు కదులుతున్నాయి అన్నారు. ఒకసారి ఈ వ్యవస్థ అమలైందీ అంటే గనక మనం భవిష్యత్తు లో ఇదే విధం గా దీని ని నిర్వహించుకొనేటట్లుగా జాగ్రత తీసుకోవాలి అని ఆయన సలహా ఇచ్చారు. గ్రామ పంచాయతీ లు జల్ జీవన్ మిశన్ కు నేతృత్వాన్ని వహించాలి అని ఆయన ప్రతిపాదించారు. పని ముగిసిన తరువాత తగినంత గా స్వచ్ఛమైన జలాన్ని అందుబాటు లోకి తీసుకు రావడమైంది అంటూ గ్రామ పంచాయతీ లు ధ్రువ పరచాలి అని కూడా ఆయన అన్నారు. "ఊరిలో నల్లా నీటి ని అందుకొంటున్న ఇళ్ళ సంఖ్య ను ఆన్ లైన్ మాధ్యం ద్వారా తెలియజేస్తూ, ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నెలవారీ గా గాని లేదా మూడు నెలల కు ఒకసారి గాని నివేదిక ను కూడా సమర్పించవచ్చును" అని ఆయన అన్నారు. నీటి యొక్క నాణ్యత కు పూచీ పడడం కోసం ఎప్పటికప్పుడు జల పరీక్ష ను నిర్వహించే వ్యవస్థ ను కూడా అభివృద్ధి పరచాలి అని కూడా ఆయన అన్నారు.

పరిశ్రమ రంగం లో, వ్యవసాయ రంగం లో.. ఈ రెండు రంగాల లో నీటి అవసరాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, మనం ఈ రెండు రంగాల తో అనుబంధం ఉన్న వారి లో ఒక ప్రత్యేక ఉద్యమాన్ని నడిపి వారిని జల భద్రత విషయం లో చైతన్యవంతులను చేయాలని సిఫారసు చేశారు. పంట ల మార్పిడి మరియు ప్రాకృతిక వ్యవసాయం వంటి సాంకేతిక పరిజ్ఞానం సంబంధి ఉదాహరణల ను గురించి ఆయన ప్రస్తావించారు. ఇవి జల సంరక్షణ అంశం లో సకారాత్మకమైనటువంటి ప్రభావాన్ని ఏర్పరుస్తాయని ఆయన అన్నారు. ప్రైమ్ మినిస్టర్ ఎగ్రీకల్చరల్ ఇరిగేశన్ స్కీమ్ లో భాగం గా ఆరంభం అయిన 'ఒక్కో నీటి చుక్క కు మరింత పంట' ప్రచార ఉద్యమాన్ని గురించి కూడా ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. దేశం లో ఇంతవరకు 70 లక్షల కు పైగా హెక్టార్ ల భూమి లో సూక్ష్మ సేద్యాన్ని ఆచరణ లోకి తీసుకు రావడం జరిగింది అని ఆయన తెలియ జేశారు. "అన్ని రాష్ట్రాలు సూక్ష్మ సేద్యాన్ని అదే పని గా ప్రోత్సహిస్తుండాలి" అని ఆయన అన్నారు. అటల్ భూజల్ సంరక్షణ్ యోజన ను గురించి కూడా ఆయన ఉదాహరణ ను ఇస్తూ, భూగర్భ జలం మట్టాల ను పెంపు చేయడం కోసం అన్ని జిల్లాల లో పెద్ద ఎత్తున వాటర్ షెడ్ పనులు జరగడం అవసరం, మరి పర్వత ప్రాంతాల లో స్పింగ్ షెడ్ ను పునరుద్ధరించడం కోసం అభివృద్ధి పనుల ను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఉద్ఘాటించారు.

జల సంరక్షణ కోసం రాష్ట్రం లో అటవీ ప్రాంత పరిధి ని పెంచడం పై దృష్టి పెట్టాలి అని ప్రధాన మంత్రి చెప్తూ, జల మంత్రిత్వ శాఖ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ లు సమన్వయం తో కూడిన ప్రయాసల కు పూనుకోవాలి అన్నారు. జలం సంబంధి స్థానికం గా అందుబాటు లో ఉన్న అన్ని వనరుల ను కాపాడుకొంటూ ఉండడం పైన శ్రద్ధ వహించాలని కూడా ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ లు రాబోయే 5 సంవత్సరాల కు గాను ఒక కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేసుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. దీని లో భాగం గా నీటి నరఫరా మొదలుకొని స్వచ్ఛత మరియు వ్యర్థాల నిర్వహణ వరకు ఒక మార్గ సూచి ని రూపొందించుకొనే ఆలోచన చేయాలి అని ఆయన అన్నారు. పంచాయతీ స్థాయి లో వాటర్ బడ్జెటు ను రూపొందించుకొనేందుకు మార్గాల ను అనుసరించాలి అని రాష్ట్రాల కు ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఊరికి ఎంత నీరు అవసరపడుతుంది. మరి ఆ నీటి ని సమకూర్చుకోవడం కోసం ఏయే వనుల ను చేపట్టవలసివుంటుంది అనే అంశాల ను దీనికై పరిగణన లోకి తీసుకోవాలి అని ఆయన చెప్పారు. 'కేచ్ ద రెయిన్' (వాననీటి ని ఒడిసి పట్టుకోండి) ప్రచార ఉద్యమం యొక్క సాఫల్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించి, ఆ తరహా ప్రచార ఉద్యమాలు రాష్ట్ర ప్రభుత్వం స్థాయి లో చేపట్టే అతి ముఖ్యమైన ప్రచార ఉద్యమాల లో చోటు ను సంపాదించుకోవాలి. వాటి వార్షిక మూల్యాంకనం కూడా జరగాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "వర్షాల కోసం వేచి ఉండే బదులు, వాన కాలం రావడాని కంటే ముందుగానే అన్ని ప్రణాళికల ను రూపొందించుకోవలసిన ఆవశ్యకత ఉంది" అని ఆయన అన్నారు.

జల సంరక్షణ రంగం లో నర్కులర్ ఇకానమి యొక్క ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి వివరిస్తూ, ప్రభుత్వం ఈ బడ్జెటు లో సర్కులర్ ఇకానమి పై చాలా శ్రద్ధ ను తీసుకొన్నది అని పేర్కొన్నారు. "ట్రీటెడ్ వాటర్ ను తిరిగి ఉపయోగిస్తున్నప్పుడు, తాజా జలాన్ని పొదుపు గా వాడుకొంటున్నప్పుడు, దాని వల్ల పూర్తి ఇకోసిస్టమ్ కు చాలా లాభం కలుగుతుంది. ఈ కారణం గా వాటర్ ట్రీట్ మెంట్, వాటర్ రీసైక్లింగ్ లు అత్యంత ముఖ్యమైన విషయాలు" అని ఆయన అన్నారు. రాష్ట్రాలు విభిన్న ఉద్యేశ్యాల కోసం 'ట్రీటెడ్ వాటర్' ను ఉపయోగించేందుకు రక రకాల పద్ధతుల ను అన్వేషించాలి అని ఆయన నొక్కిచెప్పారు. "జలానికి సంబంధించిన యావత్తు ఇకోసిస్టమ్ లో మన నదుల కు, మన జలాశయాల కు అత్యంత ముఖ్యమైన పాత్ర ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఏ నది లేదా జలాశయం వెలుపలి కారకాల వల్ల కలుషితం అయిపోకుండా ఉండటానికి గాను మనం ప్రతి రాష్ట్రం లో వాటర్ మేనిజ్ మెంట్ కు మరియు సీవేజ్ ట్రీట్ మెంట్ కు సంబంధించిన ఒక నెట్ వర్క్ ను నిర్మించాలి అని ఆయన అన్నారు. "మన నదులు, మన జలాశయాలు యావత్తు వాటర్ ఇకోసిస్టమ్ లోని అత్యంత ప్రధానమైనటువంటి భాగం గా ఉన్నాయి" అని ఆయన చెప్తూ, ప్రతి రాష్ట్రం లోను వ్యర్థాల నిర్వహణ మరియు సీవేజ్ ట్రీట్ మెంట్ తాలూకు నెట్ వర్క్ నిర్మాణం కావాలి అన్నారు. "నమామి గంగే మిశన్ ను ఒక మూస గా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా నదుల సంరక్షణ కోసం ఇదే తరహా ప్రచార ఉద్యమాల ను మొదలు పెట్టవచ్చును. జలాన్ని సహకారం మరియు సమన్వయం అవసరపడే అంశం గా మార్చడం ప్రతి ఒక్క రాష్ట్రం యొక్క బాధ్యత" అని చెప్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.జల సంరక్షణ అంశం పై రాష్ట్రాల మంత్రుల ఒకటో అఖిల భారత వార్షిక సమావేశం లో అన్ని రాష్ట్రాల జల వనరుల మంత్రులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లోని ఆ భూములు ఎవరికి?

సికింద్రాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనానికి కేంద్రం ప్రత్యేక కమిటీ ఏర్పాటు నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి ఏర్పడింది. విలీనానికి కేంద్రం షరతులు ఏమైనా విధిస్తుందా అనే చర్చ మొదలైంది. పదివేల ఎకరాల స్థలంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ విస్తరించి ఉండగా.. దీనిలో 580 ఎకరాలు ఆర్మీ అధీనంలో ఉన్నాయి. మరో నాలుగు ఆర్మీ రిజర్వ్‌డ్ స్థలాలు ఉన్నాయి. 420 ఎకరాల స్థలాల్లో విమానాశ్రయం తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు, 2,748 ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, 400కుపైగా కాలనీలు, 50కిపైగా బస్తీలు, మురికివాడలు, 490 ఎకరాల్లో ఓల్డ్ గ్రాంట్ బంగ్లాలు ఉన్నాయి. 91 ఎకరాలు డిఫెన్స్ ఖాళీ స్థలాలు ఉన్నాయి.

కంటోన్మెంట్ స్థలాలు 303 ఎకరాలు. 238 ఎకరాల్లో 16 నోటిఫైడ్ సివిల్ ఏరియాలున్నాయి. ఒకవేళ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయిస్తే ఈ భూముల్లో వేటిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తారు, ఏ షరతుల మీద అనే విషయమై తీవ్ర చర్చ జరుగుతోంది. 5,810 ఎకరాల స్థలాలు ఆర్మీ అధీనంలోనే ఉంటాయని చెబుతున్నారు. బీ-1 కేటగిరీ స్థలాలు డిఫెన్స్ ఎస్టేట్స్ పర్యవేక్షణలో ఉంటాయని, బీ-2 కేటగిరీ (రాష్ట్ర ప్రభుత్వ స్థలాలు, కాలనీలు, బస్తీలు, మురికివాడలు ఉన్న ఏరియాలు), బీ-4 కేటగిరీ (కంటోన్మెంట్) స్థలాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తారని భావిస్తున్నారు. బీ-3 కేటగిరీ కింద ఉన్న ఓల్డ్ గ్రాంట్ బంగ్లాలపై హక్కులు రక్షణ శాఖకే ఉండడం, వాటి పర్యవేక్షణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చని అనుకుంటున్నారు. లేదా కంటోన్మెంట్ చట్టంలో మార్పులు చేసి, వాటిని ప్రస్తుతం ఉన్న వారికి మార్కెట్ ధర ప్రకారం, ఇతర పద్ధతుల్లో బదిలీ చేయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అటు మోదం-ఇటు ఖేదం

జీహెచ్ఎంసీలో విలీనంపై కంటోన్మెంట్‌లో అటు మోదం, ఇటు ఖేదం వ్యక్తమవుతోంది. విలీనం జరిగితే అదనపు అంతస్థులు నిర్మించుకోవచ్చని ప్రజలు ఆశ పడుతున్నారు. కంటోన్మెంట్‌లోని వందల ఎకరాల ఖాళీ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వాన

ఈ నెల 9వ తేదీ నుంచి ఏపీ హైకోర్టు కు సంక్రాంతి సెలవులు

అమరావతి జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ హైకోర్టు కు ఈ నెల 9వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ హైకోర్టుకు సెలవులు ఉంటాయి. 10, 12 తేదీల్లో వెకేషన్ బెంచ్?లో అత్యవసర కేసులను విచారించనున్నట్లు హైకోర్టు తెలిపింది. రేపు, ఎల్లుండి కూడా హైకోర్టుకు సెలవులు ఇచ్చారు.

సీఎం జగన్ కు ఉన్న ఒప్పందంతోనే ఏపీలో పావులు కదుపుతున్న కేసీఆర్?

అమరావతి జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీడీపీ, జనసేన ఓట్లు చీల్చేందుకే ఏపీలో బీఆర్ఎస్ అడుగుపెడుతోందని మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్య తెలిపారు. సీఎం కేసీఆర్? తో సీఎం జగన్ కు ఉన్న ఒప్పందంతోనే ఏపీలో పావులు కదుపుతున్నారని విమర్శించారు. జాతీయ పార్టీగా గుర్తింపు పేరుతో ఏపీలో బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కేసీఆర్.. జగన్?కు రూ. 700 కోట్లు నిధులు సమకూర్చారని హరిరామజోగయ్య ఆరోపించారు. జాతీయ పార్టీగా దేశ వ్యాప్తంగా విస్తరించే ప్రయత్నాల్లో ఉన్న బీఆర్ఎస్ తొలుత పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌లో తమ శాఖను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయింది.ఏపీలోని ప్రధాన పార్టీలకు చెందిన కొందరు నేతలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఏపీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తోట చంద్రశేఖర్‌తోపాటు మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు ను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అదే రోజు తోట చంద్రశేఖర్‌ను ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కేసీఆర్ ప్రకటించారు. తోట చంద్రశేఖర్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా ఏపీలో బలంగా ఉన్న కాపు సామాజికవర్గం ఓటు బ్యాంకును ప్రభావితం చేసేలా కేసీఆర్ వ్యూహం రచించినట్లు తెలుస్తోంది. టీడీపీ, జనసేనకు కాపు సామాజివర్గం మొదటి నుంచి అండగా ఉంది. బీఆర్ఎస్ ఏపీలో పోటీ చేస్తే కాపు ఓట్లు తీల్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కామారెడ్డిలో రైతుల ఆందోళన కేసీఆర్ పతనానికి నాంది: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కామారెడ్డిలో రైతుల ఆందోళన కేసీఆర్ పతనానికి నాంది అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... రైతులను మంత్రులు ఎగతాళి, వ్యంగ్యంగా మట్లాడటాన్ని బీజేపీ నేత ఖండించారు. దొడ్డి దారిన కాకుండా.. గ్రామసభ నిర్వహించి మాస్టర్ ప్లాన్‌పై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకున్న కేసీఆర్.. రైతుల ఉసురు పోసుకున్నారన్నారు. రాబోయే మూడు నెలల్లో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తోందని తెలిపారు. పల్లె పల్లెకు బీజేపీ పేరుతో రైతు సమస్యలపై పోరాడుతామన్నారు. కేసీఆర్ హటావో తెలంగాణ బచావో నినాదంతో.. మిషన్ 90లక్ష్యంగా ముందుకెళ్తామని చెప్పారు. ఏప్రిల్‌లో కేసీఆర్ ప్రభుత్వంపై అమిత్‌షా ఛార్జ్‌షీట్ విడుదల చేస్తారని తెలిపారు. సంక్రాంతి తర్వాత ప్రజా సమస్యలపై మేధావుల సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. తెలంగాణను కాపాడుకోవటం కోసం మేధావులు, కవులు, కళాకారులు స్పందించాలని కోరారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న కేసీఆర్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. రైతుబంధు పేరు మీద కేసీఆర్ ప్రభుత్వం బడా బాబులకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. మోదీ నాయకత్వంలోని కేంద్రం మాత్రమే రైతులకు న్యాయం చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు.

ఆంధ్రాలో కేసీఆర్‌కు అద్భుతమైన ఆదరణ : మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట, జనవరి 6: టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఆంధ్రాలో కేసీఆర్‌కు అద్భుతమైన ఆదరణ లభిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని చాలా మంది ఆంధ్రా ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రాలోనే కాదు.. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు అపూర్వ స్పందన లభిస్తుందని చెప్పారు.

హుజుర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్‌తో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడారు. ప్రతి రంగంలోనూ తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఇప్పుడు దేశమంతా తెలంగాణ వైపే చూస్తుందన్నారు. మూడేండ్ల వ్యవధిలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా పూర్తి చేశారని దేశమంతా చర్చ జరుగుతుందని తెలిపారు.తెలంగాణను ఎడారి చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేయాలని, ఇబ్బంది పెట్టాలని మోదీ కుట్ర చేసినట్లు తెలుస్తుందన్నారు. కానీ కేసీఆర్ మాత్రం దేశాన్ని అద్భుతంగా మార్చాలని చూస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడానికి కారణం ఇదే అని స్పష్టం చేశారు. కేటీఆర్ పేరు ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతున్నదని, ఆయన కంటే ఒక బ్రాండ్ అని జగదీశ్ రెడ్డి కొనియాడారు.

బీసీ బడ్జెట్ 20వేల కోట్లకు పెంచాలి

– ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తో బీసీ నేతలు చర్చలు

హైదరాబాద్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీసీల బడ్జెట్ ను 20వేల కోట్లకు పెంచాలని జాతీయ బిసి సంఘం నాయకులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో నేడు ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావుతో చర్చలు జరిపారు. బీసీలకు కేటాయించిన బడ్జెటు కేవలం 2శాతం లోపుగా యుంది. 52 శాతం జనాభా గల బీసీలకు కనీసం 10% బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ ప్రతినిధి వర్గంలో లాల్ కృష్ణ, సి. రాజేందర్, తదితరులు ఉన్నారు.

ఈ క్రింది పద్దుల బడ్జెట్ పెంచాలని కోరారు :

బడ్జెట్లో బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి..ఓ.ఃఅ కార్పొరేషన్ కు 2 వేల కోట్లు కేటాయించాలని, బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2 వేల కోట్లు కేటాయించాలని,ఇంజనీరింగ్/ ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. అలాగే పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ ను పెంచడానికి ఈ పథకం కింద బడ్జెట్ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ/ఎస్టీ/బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు రూ.1500 నుంచి 2,500, పాఠశాల హాస్టళ్లకు – గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు చార్జీలు 8 నుంచి 10వ తరగతి వారికి రూ.1100/– నుంచి రూ.2000/– కు 3వ తరగతి నుంచి 7 తరగతి వారికి రూ.950 రూపాయల నుంచి రూ.1600 కు పెంచాలని కోరారు.విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టైఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టైఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలని కోరారు. అలాగే ఐ.ఐ.టీ ? ఐ.ఐ.ఎం ? ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఫీజులు కట్టలేక చాలామంది బిసిల సీట్లు వదులు కుంటున్నారన్నారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గనీ కు ఒక బి.సి గురుకుల పాటశాలలు మంజూరు చేయాలని,10. బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ వద్దతులు మార్చాలి. అర్హులందరికీ ఆూఅ, పోలీస్, ఆూఅ, గ్రూప్–1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటి పరిక్షలకు కోచింగ్ ఇవ్వాలని కోరారు.బి.సి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి. ఆూఅ విద్యార్థులకు ఇస్తు బి.సి విద్యార్థులకు ఇవ్వకపోవడం న్యాయమన్నారు. కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. ఆూఅ/ ఆూబి/లకు పెంచారు. కాని బి.సి లకు పెంచలేదని, 290 బీసీగురుకుల పాఠశాలలు అన్నీ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. భవనాలు, సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశించిన విద్యా ప్రమాణాలు – లక్ష్యాలు నెరవేరడం లేదు.కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు ఈ పద్దు క్రింద భవనాల నిర్మాణనీ కోసం ఇస్తుంది. కావున దశలవారీగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం క్రింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 290 కాలేజీ హాస్టళ్ళు కొనసాగుతున్నాయి. అన్ని కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు ఏటా కోట్ల రూపాయల అద్దెలు చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మ్యాచింగ్ గ్రాంటు క్రింద దశలవారీగా సొంత భవనాలు నిర్మించడానికి ఈ బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు.

బడ్జెటు పెంచుతామని హామీ :

బిసిల బడ్జెటును పెద్దయెత్తున పెంచుతామని ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్ రావు హామీ వారు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి బిసి డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

గిరిజన విద్యార్థుల కోసం నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, జనవరి 6:ఈ శిక్షణ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గిరిజన పర్యావరణ వ్యవస్థకు సంబంధించిన శారీరక మానసిక ఆరోగ్య విషయాల గురించి తెలుసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

మొదటి బ్యాచ్‌లో, పోషకాహారం మానసిక ఆరోగ్యంపై సామర్థ్యం ఉన్న ఒడిశాలోని 27 వేర్వేరు ఈఎంఆర్ఎస్ల నుండి 54 మంది పాల్గొనేవారు నామినేట్ అయ్యారు.

నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ఈఎస్టీఎస్), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మోటా), పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పీహెచ్ఎఫ్ఐ) ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్లు) ప్రిన్సిపల్స్ టీచర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం సహకరించింది.) ముఖాముఖి వర్క్‌షాప్ నిర్వహిస్తారు. శిక్షణా కార్యక్రమం మొదటి బ్యాచ్ ఒడిశాలోని భువనేశ్వర్‌లో ప్రారంభించబడింది. ఇది 6 జనవరి 2023 వరకు కొనసాగుతుంది. నాలుగు రోజుల శిక్షణలో గిరిజన పాఠశాల పిల్లల పోషకాహారం, మానసిక ఆరోగ్యం సాధారణ శ్రేయస్సు వంటి ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. ఈ శిక్షణ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గిరిజన పర్యావరణ వ్యవస్థలో సంబంధిత శారీరక మానసిక ఆరోగ్య విషయాల గురించి తెలుసుకోవడానికి వారి సంబంధిత గిరిజన పాఠశాలల్లో ఫలితాలను ప్రతిబింబించడంలో వారికి సహాయం చేస్తుంది.

మొదటి బ్యాచ్‌లో, పోషకాహారం మానసిక ఆరోగ్యంపై సామర్థ్యం ఉన్న ఒడిశాలోని 27 వేర్వేరు ఈఎంఆర్ఎస్ల నుండి 54 మంది పాల్గొనేవారు నామినేట్ అయ్యారు.వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో రేణుకా సింగ్ సరుతా, కేంద్ర సహాయ మంత్రి, మోటా, భారత ప్రభుత్వం. ఇతర ప్రముఖులు, ఇందిరా ముద్గల్, డిప్యూటీ కమిషనర్, ఎన్ఈఎస్టీఎస్ డాక్టర్ పుష్కర్ కుమార్, డైరెక్టర్– శిక్షణ, పీహెచ్ఎఫ్ఐ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేణుకా సింగ్ సరుత, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం. ఈఎంఆర్ఎస్లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతిరోజూ విద్యార్థులతో సంభాషించే ఆరోగ్య శ్రేయస్సు వివిధ అంశాలలో ప్రేరణ శిక్షణ పొందాలని అన్నారు. తద్వారా వారు ఉత్తమ అభ్యాసాలను నేర్చుకుంటారని అన్నారు. సమిష్టిగా మన గిరిజన యువతను ఆరోగ్యంగా తెలివైనవారుగా మార్చగలరని అన్నారు. ఎన్ఈఎస్టీఎస్ పీహెచ్ఎఫ్ఐ ప్రయత్నాలను ఆమె అభినందిస్తూ, మన గిరిజన యువతను మానసికంగా శారీరకంగా బలోపేతం చేయడానికి ఈ రకమైన శిక్షణ సమయం ఆవశ్యకమని పేర్కొన్నారు. తద్వారా వారు దేశ నిర్మాణానికి దోహదపడతారు.

యుక్తవయసులో ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి గిరిజన జనాభా సమగ్ర అభివృద్ధికి సమగ్ర కార్యక్రమాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎన్ఈఎస్టీఎస్ అభిప్రాయపడింది. పాఠశాల అమరిక పిల్లల మధ్య ఆరోగ్య విద్యను అందించడానికి తగిన వాతావరణాన్ని అందిస్తుంది. ఇక్కడ ఉపాధ్యాయులు పాఠశాల పిల్లల పోషకాహారం మానసిక క్షేమం లక్ష్యంగా విధానాల సామర్థ్యాన్ని పెంచడానికి సమర్థవంతమైన మధ్యవర్తిగా నిరూపించవచ్చు.

ఇలాంటి శిక్షణా వర్క్‌షాప్ గిరిజన విద్యార్థుల అవసరాలను తీర్చడానికి భారతదేశంలోని అన్ని ఈఎంఆర్ఎస్లను చేరుకోవడానికి విద్యార్థుల అభివృద్ధి కోసం సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఈ శిక్షణను అందజేయడంలో సహాయపడుతుంది. ఈ కసరత్తు విద్య శిక్షణను అనుసంధానించే ఇంటర్ డిసిప్లినరీ హెల్త్ సిస్టమ్స్ ద్వారా భారతదేశంలో ప్రజారోగ్య సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది.

ఎన్ఈఎస్టీఎస్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించడం, ఇవ్వడం, నిర్వహించడం, నియంత్రించడం నిర్వహించడం అటువంటి పాఠశాలల ప్రమోషన్‌కు అవసరమైన లేదా అనుకూలమైన కార్యకలాపాలను చేపట్టేందుకు మోటా కింద ఒక స్వయంప్రతిపత్త సంస్థ ఏర్పాటు చేయబడింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు 6వ తరగతి నుండి 12 వరకు ఎస్టీ విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందజేస్తాయి, ప్రతి పాఠశాలలో మొత్తం 480 మంది నమోదు చేసుకున్నారు. భాగస్వామ్య సంస్థ, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పీహెచ్ఎఫ్ఐ) ఆరోగ్యకరమైన భారతదేశం కోసం పని చేయడానికి కట్టుబడి ఉంది.

బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి: ఎస్పీ డా. వినీత్.జి

– నెల రోజులపాటు ఆపరేషన్ స్మైల్ స్పెషల్ డ్రైవ్

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 6 (నేటినిజం ప్రతినిధి) :శుక్రవారం కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆపరేషన్ స్మైల్ లో భాగంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మరియు పోలీసు బృందాలతో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ డా. వినీత్.జి ఐపిఎస్ ఏర్పాటు చేశారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా వీధి బాలలను రెస్క్యూ చేసి రెస్క్యూ హోమ్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా 14 ఏళ్ల లోపు వయసున్న పిల్లలను, వీధి బాలలను రెస్క్యూ చేసి రెస్క్యూ హోమ్ కు తరలించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. సాంఘికంగా, ఆర్థికంగా, ఇతర కారణాల వల్ల అణచివేతకు గురవుతున్న బాలలను రెస్క్యూ చేసేందుకు కావాల్సిన సిబ్బందిని మరియు వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తామని తెలియజేసారు. ముఖ్యంగా ఈ సమావేశంలో చిన్నారులను ఎలా రక్షించాలనే అంశాలను చర్చించారు.

ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి నందీరామ్, షీ టీం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లేనీనా స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ అంబేద్కర్, సాదిక్ పాషా, సుమిత్రా దేవి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరి కుమారి, లీగల్ ఆఫీసర్ శివ కుమారి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జనవరి6: కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి శివాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణలో రైతుల ధాన్యం ఆరబెట్టేందుకు నిర్మించుకుంటున్న కల్లాలను ఆపాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం, కేంద్ర మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెందుతూ దేశంలో ఉత్తమంగా నిలుస్తున్నాయని అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో సముద్రం ఒడ్డున చేపలు ఎండబెట్టుకోవడానికి కాంట్రాక్టర్ల కల్లాలకు అనుమతి ఇస్తూ తెలంగాణ రైతులు ధాన్యం కల్లాలు నిర్మించుకుంటే అనుమతి ఇవ్వకుండా డబ్బులు వాపస్ ఇవ్వాలని అనడం బీజేపీ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్రం నుంచి దాదాపు రెండువేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి రావలసి ఉండగా ఆపడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాక తెలంగాణ గ్రామ పంచాయతీ సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రమంత్రి తన ప్రచారం కోసం అసత్యాలను మానుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే, అధికారులను సన్మానించిన మంత్రి

స్వచ్ఛ సర్వేక్షణ్లో వర్ధన్నపేట నియోజకవర్గం జాతీయస్థాయిలో రెండవ స్థానం, రాష్ట్రంలో మొదటి స్థానంలో పట్టణ విభాగంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే అరూరి రమేశ్, అధికారులు, సిబ్బందిని మంత్రి దయాకర్ రావు శాలువా కప్పి సన్మానించారు.

అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన

ఖమ్మం, జనవరి 6: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఈశ్వరమధారం గ్రామంలో రూ.15 కోట్లతో భగత్ వీడు–మద్దివారి గూడెం రోడ్డు మరియు హై లెవెల్ వంతెన మరియు రాజుపేట–పెరికసింగారం రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. వారి వెంట ఎమ్మేల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు ఉన్నారు. రాజు పేట గ్రామం నందు రూ.15కోట్లతో రాజుపేట–పెరిక సింగారం వరకు రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులకు మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.

హత్య కేసులో సాక్ష్యులకు ధైర్యం నింపిన జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 6 (నేటినిజం ప్రతినిధి) :2015 వ సంవత్సరం డిసెంబర్ నెలలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన హత్య కేసులో సాక్ష్యులకు జిల్లా ఎస్పి డా. వినీత్.జి ధైర్యం నింపారు. నిందితులకు శిక్ష పడేవిధంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేకూరేలా కోర్టులో విచారణలో ఉన్న కేసులలో సాక్షులు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయడంలో సాక్ష్యుల పాత్ర కీలకమని అన్నారు

దేశంలో72 నగరాలకు విస్తరించిన జియో 5జీ సేవలు

ముంబై జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశంలో వివిధ నగరాలకు జియో 5జీ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఇవాళ మరో నాలుగు నగరాల్లో జియో 5జీ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తెచ్చారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, జబల్‌పూర్, పంజాబ్లోని లూథియానా, పశ్చిమబెంగాల్లోని సిలిగురి నగరాల్లో ఇవాళ జియో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దాంతో ఇప్పటివరకు దేశంలో జియో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చిన నగరాల సంఖ్య 72కు చేరింది. ఈ విషయాన్ని ఇవాళ రిలయన్స్ జియో సంస్థ ప్రకటించింది. జియో 5జీ సేవలను దేశంలో వేగంగా విస్తరింపజేస్తున్నామని తన ప్రకటనలో జియో పేర్కొన్నది. మధ్యప్రదేశ్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో జియో 5జీ సేవలను అందుబాటులోకి తెచ్చిన తొలి, ఏకైక ఆపరేటర్ రిలయన్స్ జియోనేనని తెలిపింది.

మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఇండోర్ మొదలు అన్ని ప్రధాన నగరాల్లో జియో సేవలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించింది. రిలయన్స్ జియో గత అక్టోబర్ 4న తొలిసారి ఢిల్లీ, ముంబై, వారణాసి, కోల్‌కతా నగరాల్లో 5జీ సేవలను ప్రారంభించింది. అక్టోబర్ 22న నట్వారా, చెన్నై నగరాల్లో 5జీ నెట్‌వర్క్‌ను లాంచ్ చేసింది. ఆ తర్వాత నవంబర్ 10న హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో 5జీ సేవలు మొదలయ్యాయి. ఆ తర్వాత రోజే గురుగ్రామ్, నోయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్ నగరాల్లో జియో 5జీ సేవలు షురూ అయ్యాయి. అదేవిధంగా పుణెలో నవంబర్ 25న, గుజరాత్లోని 33 జిల్లాల్లో నవంబర్ 25న జియో 5జీ సేవలను లాంచ్ చేసింది. ఉజ్జయినిలో గత డిసెంబర్ 14న, కొచ్చి, గురువాయూర్‌లో డిసెంబర్ 20న 5జీ సేవలు మొదలయ్యాయి. ఇక ఏపీలోని తిరుమల, విజయవాడ, విశాకపట్నం, గుంటూరులో డిసెంబర్ 26న 5జీ సేవలు ప్రారంభమయ్యాయి. లక్నో, త్రివేంద్రం, మైసూరు, నాసిక్, ఔరంగాబా

యూఎన్ మిషన్‌లో భాగమైన భారత్‌కు చెందిన అతిపెద్ద మహిళా బెటాలియన్

న్యూయార్క్ జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత్‌కు చెందిన అతిపెద్ద మహిళా బెటాలియన్ ఇప్పుడు యూఎన్ మిషన్‌లో భాగం కానున్నది. యునైటెడ్ నేషన్స్ ఇంటీరియమ్ సెక్యూరిటీ ఫోర్స్(యూఎన్‌ఐఎస్ఎఫ్ఏ) లో భాగమైన భారత వుమెన్ పీస్‌కీపర్స్ ప్లాటూన్ సుడాన్‌లోని అబేయ్ ప్రాంతంలో విధులు నిర్వర్తించనున్నది. యూఎన్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటున్న అతిపెద్ద భారతీయ మహిళా యూనిట్ ఇదే కావడం విశేషం.గతంలో 2007లో లిబేరియాలో భారత మహిళా దళం విధులు నిర్వర్తించింది. లిబేరియాలో ఆ మహిళా దళం 24 గంటల పాటు గార్డు డ్యూటీ చేసింది. రాజధాని మోన్‌రోవియాలో రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహించారు. తాజా భారత మహిళా బృందంలో ఇద్దరు ఆఫీసర్లు ఉంటారు. మరో 25 మంది ఇతర ర్యాంక్‌ల వాళ్లు ఉంటారని తెలిపారు.సుడాన్‌లోని అబేయ్ ప్రావిన్సులో విధులు చేపట్టడం సవాల్‌తో కూడుకున్న పని. అక్కడ తాజాగా జరిగిన హింస వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం హింస జరిగే ప్రాంతంలో మహిళా దళాలను మోహరించడం సవాలే. కానీ యూఎన్ పీస్ కీపింగ్ మిషన్‌కు మన బృందాన్ని పంపడం గొప్ప విషయం. 1948 నుంచి ఇప్పటి వరకు 71 యూఎన్ పీస్‌కీపింగ్ మిషన్లను నిర్వహించారు. దాంట్లో 49 మిషన్ల కోసం సుమారు రెండు లక్షల మంది భారతీయుల్ని పంపారు. యూఎన్ పీస్‌కీపింగ్ ప్రోగ్రామ్‌కు భారతీయ మహిళల్ని పంపే సాంప్రదాయం 1960 నుంచి ఉంది. పీస్‌కీపింగ్ మిషన్‌లో భారతీయ మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. డాక్టర్ కిరణ్ బేడీ, మేజర్ సుమన్ గవాని, శక్తి దేవి లాంటి వాళ్లు యూఎన్ పీస్‌కీపింగ్‌లో చేశారు.

ఎక్సర్‌సైజ్ చేస్తూ జిమ్‌లో కుప్పకూలిన రెస్టారెంట్ యజమాని

న్యూఢిల్లీ, జనవరి 6:జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా గుండెపోటుకు గురై ఇండోర్‌కు చెందిన హోటల్ యజమాని (55) కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. ఫిట్‌నెస్ సెంటర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లోనూ రికార్డైందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ వీడియోలో రెస్టారెంట్, హోటల్ యజమాని ప్రదీప్ రఘువంశీ వర్కవుట్ చేస్తూ అసౌకార్యానికి గురై సెకండ్ల వ్యవధిలోనే కింద పడిపోవడం కనిపిస్తుంది. రఘువంశీని సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా ఆయన మరణించారని వైద్యులు నిర్ధారించారు. వ్యాయామం చేస్తూ పలువురు కుప్పకూలి ప్రాణాలు విడుస్తున్న ఉదంతాలు ఇటీవల వెలుగుచూడటం ఆందోళన రేకెత్తిస్తోంది. గుండె పోటు, సడన్ కార్డియాక్ అరెస్ట్‌తో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

హృద్రోగాలు, గుండె పోటుతో అనూహ్య మరణాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ రోజూ తగు మోతాదులో వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమిస్తూ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను అదుపులో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వీటితో పాటు పొగతాగడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేయడం, సమతులాహారం తీసుకోవడంతో పాటు ఉప్పు, చక్కెర, తీపిపదార్థాలను మితంగా తీసుకుంటూ ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉండాలని చెబుతున్నారు.

ఏ నిమిషంలోనైనా సుచరిత పార్టీ మారే అవకాశం!

గుంటూరు, జనవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రాజకీయాల్లో ఉన్నంతవరకు వైఎస్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పిన మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వేకతోటి సుచరిత.. మనసు మార్చుకున్నట్లు కనిపిస్తోంది. ఏ నిమిషంలోనైనా తాను పార్టీ మారే అవకాశం ఉందని వైసీపీ కార్యకర్తలకే చెప్పేశారు. రెండ్రోజుల కిందట తన నియోజకవర్గం పరిధిలోని కాకుమానులో జరిగిన పార్టీ కార్యకర్తల అంతర్గత సమావేశంలో ఆమె మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లు గురువారం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. 'నా భర్త దయాసాగర్ పార్టీ మారతాను.. నువ్వూ నాతో రా అంటే.. ఎంత రాజకీయ నాయకులైనా భర్తతో వెళ్లాల్సిందేగా' అని ఆమె అన్నారు. తన భర్త ఒక పార్టీలో, తాను మరొక పార్టీలో, తమ పిల్లలు వేరొక పార్టీలో ఉండరని.. ఉంటే అందరం ఒక పార్టీలోనే ఉంటామని చెప్పారు. కాగా ఇన్‌కంటాక్స్ కమిషనర్‌గా పనిచేసిన సుచరిత భర్త దయాసాగర్ వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అది కూడా టీడీపీ తరఫునే బరిలోకి దిగాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఉద్యోగరీత్యా జిల్లాకు చెందిన టీడీపీ ముఖ్య నేతలతో కూడా ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి.

'ఇప్పటి వరకు నా భర్త నా నిర్ణయాలకు కట్టుబడి నా వెంట పయనించారు.. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ చేశారు. ఆయన తీసుకునే నిర్ణయానికి నేను కట్టుబడి ఉండి ఆయన వెంట పయనిస్తా. కుటుంబమంతా ఒకే పార్టీలో ఉంటుంది కానీ వేర్వేరు పార్టీల్లో ఉండబోదు' అని సుచరిత స్పష్టం చేశారు. భర్త పార్టీ మారతారన్న ప్రచారాన్ని ఆమె ఖండించకపోగా.. ఆయన వెంటే నడుస్తానని ఆమె అనడంతో వైసీపీ పెద్దలు బిత్తరపోయారు.

చాలా రోజులుగా మనస్తాపం

వైఎస్ కుటుంబానికి ఎంతో విశ్వసనీయురాలైన సీనియర్ ఎమ్మెల్యే సుచరిత పార్టీ మారేందుకు సిద్ధమవడం వైసీపీలో పెద్ద కలకలమే రేపింది. అయితే ఆమె ఎంతో ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అకారణంగా హోం మంత్రి పదవి నుంచి తప్పించడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురయ్యారని.. అంతేగాక ఇచ్చినట్టే ఇచ్చి మూణ్ణాళ్లకే గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవిని కూడా లాగేసుకోవడం ఆమెకు మనోవేదన కలిగించినట్లు తెలిసింది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు హోం మంత్రి పదవి.. పేరు కోసమే ఇచ్చారే తప్ప ఎటువంటి అధికారం ఇవ్వలేదని అప్పట్లోనే ఆమె వాపోయిన సందర్భాలున్నాయి. సొంత శాఖలో కానిస్టేబుల్‌ను సైతం బదిలీ చేయించుకోలేని పరిస్థితిని ఎదుర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణలో తన సామాజికవర్గానికి చెందిన అందరినీ కొనసాగించి.. తనకు మాత్రమూ ఉద్వాసన పలకడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. శాఖాపరంగా కూడా తనపై ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపోయినా నిర్దాక్షిణ్యంగా తొలగించారని ఆవేదనతో ఉన్నారు. ఇక వైసీపీలో భవిష్యత్ లేదని నిర్ణయానికి వచ్చారు. అందుకే టీడీపీ వైపు చూస్తున్న భర్తతోపాటే అడుగులు వేయాలని నిశ్చయించుకున్నారని సమాచారం.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 86శాతం ప్రసవాలు- వైద్య సిబ్బందిని అభినందించిన మంత్రి

-జిల్లా లోని రోడ్లకు రూ.2500 కోట్లు మంజూరు.

-జడ్పీ సమావేశంలో ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్ రావు.

సంగారెడ్డి, జనవరి 06 (నేటి నిజం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులలో 86 శాతం ప్రసవాలు జరగడం శుభ సూచకమని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు .

శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సంగారెడ్డిలోని జడ్పీ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో డీపీఓ , పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖలపై సమీక్ష జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూప్రభుత్వ ఆసుపత్రుల్లో 86శాతం ప్రసవాలు జరగడం పట్ల మంత్రి హరీశ్ రావు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని అభినందించారు. 86 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అయితే ప్రైవేట్ లో 14 శాతం మాత్రమే అయ్యాయని, ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు.

అదే విధంగా పుట్టిన బిడ్డలకు గంటలోపే తల్లిపాలు తాగించాలని ,దానిని అందరూ ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, గర్భిణీలకు అవసరమైన టీపాస్ స్కానర్ కూడా సంగారెడ్డి, జహీరాబాద్ ఆసుపత్రులలో ఏర్పాటు చేశామన్నారు.

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.2500 కోట్లు కేటాయించారని మంత్రి హరీశ్ రావు తెలిపారు.

జిల్లాలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల నుంచి జిల్లాలో 228 రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణాలకు త్వరగా టెండర్లు పిలిచి ఆరు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.

జిల్లాకు 134 నూతన గ్రామ పంచాయతీల నిర్మాణాలకు రూ.26.60 కోట్లు మంజూరయ్యాయన్నారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

ఎక్కడైనా పంచాయతీ భవనాలు కావలసి వస్తే నివేదికను పంపించాలని అధికారులకు సూచించారు.

అంతకు ముందు పలువురు జడ్పీటీసీలు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఇష్టారీతిన ఇంటి నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తున్నారని, ఎవ్వరూ చెప్పిన వినడం లేదని, ప్రభుత్వ జాగల్లో కూడా నిర్మాణాలు చేసిన పట్టించుకోవడం లేదని, అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డీపీఓను కోరారు.

ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,ఎంపీలు బీబీపాటిల్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మానిక్ రావు, జగ్గారెడ్డి, భూపాల్ రెడ్డి, క్రాంతికిరణ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ఎఫ్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, రాజర్షి షా, వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉత్తర భారతాన్ని వణికిస్తున్న చలిపులి.. ఢిల్లీలో పడిపోయిన ఉష్ణోగ్రతల స్థాయి

న్యూఢిల్లీ, జనవరి 6:ఉత్తర భారతదేశాన్ని చలిపులి వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ ఉష్ణోగ్రతల స్థాయి భారీగా పడిపోయింది. ఈ కోల్డ్ వేవ్ పరిస్థితులు శుక్రవారం మరింత తీవ్రమయ్యాయి. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఈ ఉదయం నైరుతి ఢిల్లీలోని ఆయానగర్‌లో ఉష్ణోగ్రతలు 1.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ తెలిపింది. సఫ్దర్‌జంగ్‌లో 4.0 డిగ్రీలుగా నమోదైనట్లు పేర్కొంది.

ఆయా నగర్‌లో 1.8 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 3.3 డిగ్రీలు, లోధి రోడ్డులో 3.8 డిగ్రీలు, జఫ్రాపూర్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 3.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ తెలిపింది. మరోవైపు తీవ్రమైన చలి కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. పలువురు రోడ్లపై చలిమంటలు వేసుకుని చలినుంచి ఉపశమనం పొందుతున్నారు.

తీవ్రమైన చలిగాలులు, దట్టమైన పొగమంచు కారణంగా విజిబిలిటీ చాలా తక్కువగా ఉంది. దూరంలోని వాహనాలు కనిపించలేని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్డు, రైలు, విమాన మార్గాల్లోని రాకపోకపలై తీవ్ర ప్రభావం పడుతోంది. ఢిల్లీలో సుమారు 26 రైళ్లు గంట నుంచి 10గంటల మేర ఆలస్యంగా నడుస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మరో 24 గంటల వరకు ఇలాంటి పరిస్థితులే ఉండొచ్చని ఐఎండీ శాస్త్రవేత్త ఒకరు తెలిపారు.

మరోవైపు విపరీతంగా పెరుగుతున్న చలిగాలులు కారణంగా.. ఢిల్లీలో నిరాశ్రయుల కోసం షెల్టర్‌లు ఏర్పాటు చేశారు. ఢిల్లీ వ్యాప్తంగా 197 శాశ్వత షెల్టర్ హోమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూమెంట్ బోర్డ్ సభ్యుడు విపిన్ రాయ్ తెలిపారు. చలికాలంలో ఢిల్లీలో దాదాపు 250 టెంట్లు వేసినట్లు చెప్పారు. అదేవిధంగా నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశామని.. భోజన సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు.

"నీరు దార్శనికతఏ2047" పేరిట తొలి అఖిలభారత సదస్సు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 6:"నీరు దార్శనికత ఏ2047" పేరిట రాష్ట్రాల మంత్రుల తొలి వార్షిక సమావేశం మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈరోజు ప్రారంభమైంది. ముఖ్య అతిథి, ప్రముఖులు పాల్గొన్న 'జల కలశ్' వేడుక నిర్వహణతో రెండు రోజుల ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి వీడియో సందేశం, ప్రత్యేక ప్రసంగం అనంతరం వేడుక మొదలైంది. రానున్న 25 సంవత్సరాల అమృత్ కాల పయనంలో "నీరు దార్శనికత ఏ2047" అనేది ఒక ముఖ్యమైన కోణం" అని ప్రధాన మంత్రి తన వీడియో సందేశంలో వ్యాఖ్యానించారు. నీటి సంరక్షణ రంగంలో వర్తులాకార ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యత గురించి ప్రధాన మంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. వర్తుల ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. "శుద్ధి చేసిన నీటిని తిరిగి ఉపయోగించినప్పుడు, మంచినీరు సంరక్షణ జరుగుతుంది. ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనం చేకూరుస్తుంది. అందుకే నీటి శుద్ధి, వాటర్ రీసైక్లింగ్ మనకు తప్పనిసరి కర్తవ్యాలు" అని ఆయన అన్నారు. వివిధ ప్రయోజనాల కోసం 'శుద్ధి చేసిన నీటి' వినియోగం పెంచడానికి గల అవకాశాలను రాష్ట్రాలు కనుగొనవలసి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. "మన నదులు, మన నీటి వనరులు మొత్తం నీటి పర్యావరణ వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన భాగం", ప్రతి రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి వ్యవస్థను రూపొందించాలని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. "నమామి గంగే పథకాన్ని ఆదర్శవంతమైన నమూనాగా రూపొందించడం ద్వారా, నదుల పరిరక్షణ కోసం ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి ప్రచారాలను, కార్యక్రమాలను ప్రారంభించవచ్చు. జలసంరక్షణ అంశాన్ని సహకారానికి, సమన్వయానికి సంబంధించిన అంశంగా మార్చాల్సిన బాధ్యత ప్రతి రాష్ట్రానికీ ఉంది", అంటూ ప్రధాన మంత్రి మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈసందర్భంగా ప్రధానోపన్యాసం ఇచ్చారు. నీటి సంరక్షణ పట్ల మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చూపిన నిబద్ధతను, భోపాల్ నగరంలో ఈ సదస్సును నిర్వహించడంలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎనలేని కృషిని కేంద్రమంత్రి ప్రశంసించారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో నీరు, పారిశుద్ధ్య రంగంలో భారతదేశం అగ్రగామిగా అవతరించింది" అని షెకావత్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొంటున్న అతిథులకు ఆయనస్వాగతం పలుకుతూ, కోవిడ్ మహమ్మారి ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథాన్ని కొనసాగిస్తోందని, 2027 నాటికి జర్మనీ, జపాన్‌ల దేశాలను అధిగమించి, ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం అవతరిస్తుందని భావిస్తున్నట్టు షెకావత్ తెలిపారు. "ఆర్థిక వృద్ధికి, విద్యుత్–నీటి వినియోగానికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంది. 3నుంచి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ఆ తర్వాత 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశం మారడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ప్రధానమంత్రి అందించారు. అందువల్ల, నీటి అవసరాలు, నీటి లభ్యత గురించి ఇలాంటి సమావేశాల ద్వారా స్థూల స్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉంది. " అని అన్నారు.

"వర్షం, హిమనీ నదాలు లేదా అంతర్జాతీయ బేసిన్‌ల ద్వారా భారతదేశం నీటి లభ్యత 4,000 బిలియన్ల ఘనపు మీటర్లు. అయితే ఇందులో వినియోగించదగిన మొత్తం సాగునీటి పరిణామం సగం మాత్రమే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, తక్కువైన, అస్థిరమైన వర్షపాతం,.. వర్షపాత నమూనాలను మార్చివేసింది, ఇది ఈ సాగు ప్రాంతాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. వాతావరణ మార్పు, వేగవంతమైన పట్టణీకరణ, నీటికి పెరిగిన డిమాండ్, నీటి కాలుష్యం కలిసి తలసరి నీటి లభ్యతను 5000 ఘనపు మీటర్ల నుండి 1500 ఘనపు మీటర్లకు తగ్గించాయి. ఇక 2047 నాటికి అది 1200 ఘనపు మీటర్ల పరిమాణానికి తగ్గవచ్చు. అందువల్ల, మనమందరం ఈ సమస్యకు పరిష్కార మార్గాలను చర్చించాలి. ఈ సవాలును సంపూర్ణంగా అధిగమించండి." అని షెకావత్ పిలుపునిచ్చారు.

"2047 నాటికి, నీటి లభ్యతను మించి మన నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉంది. అందువల్లనే, ఈ అంశంపై సమగ్రంగా చర్చించడానికి, సంసిద్ధతను నిర్ధారించడానికి, సమగ్ర ప్రణాళికను రూపొందించడానికి అన్ని రాష్ట్రాలతో ఈ సదస్సు నిర్వహించాలని, ఆపద్ధర్మ ప్రణాళికను తయారు చేయాలని ప్రధాన మంత్రి పట్టుబట్టారు. అభివృద్ధి చెందిన దేశంగా మారుతూ మన దేశం వేగంగా దూసుకుపోతోంది కాబట్టి, భవిష్యత్తు కోసం నీటి లభ్యతను నిర్ధారించే దిశగా ప్రణాళికల రూపకల్పన, కృషి చాలా ముఖ్యం. నీటి లభ్యతను నిర్ధారించడానికి అన్ని రాష్ట్రాలు తమంతట తాముగా, ఒక దేశంగా ఒక ప్రణాళికను రూపొందించడానికి మనమందరం కలిసికట్టుగా పని చేయాలి''. అని కేంద్ర మంత్రి అన్నారు. "సమగ్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కోసం పని చేయడానికి 2019 లో ప్రధానమంత్రి నాకు అవకాశం ఇచ్చారు, దీని ద్వారా మన నీటి వనరులను మెరుగైన పద్ధతిలో అంచనా వేయగలిగాం. అయితే ఇందుకు రాష్ట్రాలతో పాటు కలసి పనిచేయాలి.

పోషక విలువల ఆధారంగా ఇప్పుడు ఆహార నాణ్యతను గణిస్తున్నట్లుగానే, దేశం నీటి అవసరాలను మరింత సమగ్ర పద్ధతిలో అంచనా వేయాలి. ప్రధాని కలలు గన్నట్టుగానే అమృత్ సరోవర్ల తరహాలో చిన్న నిల్వ సౌకర్యాల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడంతో సహా అనేక సవాళ్లను మనం ఎదుర్కోవాలి. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కృషి, కార్యక్రమాల ద్వారా అవగాహన కూడా పెరిగింది. వివిధ సంస్థలు, పంచాయితీలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు తదితరులను ఏకతాటిపైకి తెచ్చి ప్రధాని ప్రారంభించిన జలశక్తి పథకం ఇపుడు ఫలితాలను అందించడం ప్రారంభించినట్టు భూగర్భ జల నివేదిక తెలియజేస్తోంది. నీటిని అతిగా వినియోగించే ప్రాంతాల,, బ్లాకుల సంఖ్యను తగ్గించడానికి ఇది దోహదపడింది. అయితే సురక్షిత బ్లాక్‌లు పెరిగాయి, ఈ రంగంలో మరింత దృష్టిని కేంద్రీకరించి పనిచేయాల్సిన అవసరం ఉంది''. అని ఆయన అన్నారు. "రిజర్వాయర్ల అవక్షేపణ కారణంగా డ్యామ్‌ల నిల్వ సామర్థ్యం తగ్గింపుపై కృషి చేయాల్సిన అవసరం ఉంది. రిజర్వాయర్ సామర్థ్యాన్ని సరైన రీతిలో ఉపయోగించుకునేలా తగిన చొరవ తీసుకోవాలి. నదులను, చిత్తడి నేలలను సంరక్షించడం, పరివాహక ప్రాంతాలను కాపాడు కోవడం, వాటి క్షీణతను తగ్గించడం మన బాధ్యత. నిరంతర సరఫరాతో పాటు నీటి డిమాండ్ వైపుగా నిర్వహణపై కూడా మనం పని చేయాలి. నీటి వనరుల కాలుష్యాన్ని అరికట్టాల్సిన అవసరం ఉంది, ఈ రెండు రోజుల్లో, మనమందరం ఈ సమస్యలను చర్చించాలి. ప్రతిరాష్ట్రం పాటించే ఉత్తమ కార్యక్రమాలనుంచి మనం నేర్చుకోవాలి. కొత్త మౌలిక సదుపాయాల సుస్థిర అభివృద్ధిని మరింత పటిష్టం చేయాలి. ఈ ముఖ్యమైన సమస్యలను సమగ్రంగా చర్చించడానికి, కలిసి పరిష్కారాలను సాధించడానికి, దేశాల పురోగతి, అభివృద్ధికి నీరు విఘాతం కలిగించకుండా చూసుకోవడానికి మనం నిరంతరం సమావేశాన్ని కొనసాగించాలి''. అంటూ కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ తన ప్రసంగాన్ని ముగించారు.

అంతకు ముందు, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభోపన్యాసం చేశారు. అమూల్యమైన వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడానికి నీటిసంరక్షణ కోసం మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని గురించి చౌహాన్ ప్రధానంగా ప్రస్తావించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ కదిలిన పువ్వాడ

- అనేక సమస్యలు తక్షణ పరిష్కారం

- సుదీర్ఘ సమస్యలు సైతం తక్షణ పరిష్కారం అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఖమ్మం, జనవరి 6: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేపట్టిన వాడ వాడ పువ్వాడ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందింది. శుక్రవారం 50వ డివిజన్ నందు ఉదయం 6 గంటల నుండి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాడలోని ఇంటింటిని పలకరించారు. స్థానిక ప్రజలను కలిసి వారి క్షేమ సమాచారం తెలుసుకుని డివిజన్లలో ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు, డ్రైనేజ్, సమస్యలను ప్రధానంగా మంత్రి పువ్వాడ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ఆయా త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్ ను ఆదేశించారు. సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కార దిశగా వాడ వాడ పువ్వాడ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ పథకాలు దేశమంతా అమలుకు పెరుగుతున్న డిమాండ్ : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జనవరి 6: తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న వ్యవసాయ పథకాలు దేశమంతా అమలుకు రైతుల నుంచి డిమాండ్ పెరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. వనపర్తి పట్టణం పెబ్బేరు రహదారిలో మూడు కోట్లతో నిర్మిస్తున్న వే సైడ్ మార్కెట్, మర్రికుంట పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీరు ఇచ్చి పంట కొనుగోలు చేపడితే దేశం ప్రపంచానికే ఆదర్శం అవుతుందని పేర్కొన్నారు.

పంజాబ్ మినహా కేంద్రం ఎక్కడా కొనుగోళ్లు చేయడం లేదని ఆరోపించారు. దేశంలో రైతులు పంటలు అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో తెలంగాణలో కూలి పని లేక ఇబ్బందులు పడగా నేడు కూలీలు దొరకని పరిస్థితి నెలకొందని వివరించారు.రైతులు బాగుంటే గ్రామాలు బాగుంటాయనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.సూగూరు చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మగ్బూల్ , పరశురాంల ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం సూగూరు తాపీ మేస్త్రీ సంఘానికి చెందిన 50 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాధాకృష్ణ, కట్టా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమము పై అవగాహన సదస్సు.

-ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి హరీష్ రావు.

సంగారెడ్డి జనవరి 6 (నేటి నిజం ప్రతినిధి) కంటి వెలుగు కార్యక్రమము పై అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సంధ్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం ప్రతి ఇంటిలో వెలుగు నింపెల ఉండాలని , క్యాంప్ లో నిర్వహించే కంటి వెలుగు పథకం లో పని చేసే ప్రతి ఒక్కరూ

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్చెరు..

-జిల్లాలో 830 మందికి జి ఓ నంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసాము.

-రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు .

సంగారెడ్డి, జనవరి 06 (నేటి నిజం ప్రతినిధి) పటాన్చెరు నియోజకవర్గంలో జీవో ఎంఎస్ నెంబర్ 58 కింద 738 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి హరీష్ రావు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్చెరు అని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణ పరిధిలోని జి ఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జీ ఓ నంబర్ 58 ద్వారా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 738 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తి పారదర్శకతతో పట్టాలు పంపిణీ చేశారని, అందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులకు అభినందనలు తెలిపారు.

నేటి నుండి వారంతా ఇంటి యాజమానులుగా మారారని అన్నారు.ఇంటింటికి రక్షిత మంచినీరు అందించిన ఘనంగా బి అర్ ఎస్ పార్టీదన్నారు. పేదల కోసం రాష్ట్రంలోనే అత్యధికంగా పటాన్చెరు నియోజకవర్గం లో 13 బస్తీ దవఖానాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

రాబోయే నెల రోజుల్లో జి ఓ నంబర్ 59 ద్వారా ఇళ్ల పట్టాలు అందిస్తామని మంత్రి వెల్లడించారు.

పఠాన్ చేరు నియోజక వర్గం అమీన్పూర్ మండలంలో 265 మందికి,గుమ్మడిదల మండలంలో 7 మందికి, జిన్నారం మండలం 12 గురికి, పఠాన్ చేరు మండలం 188మందికి, రామచంద్రా పురం మండలంలో 266 మంది లబ్ధిదారులకు మంత్రి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి, పటాన్ చేరు నియోజక వర్గం శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ,జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డి వి.ఎం.ఎస్.చైర్మన్ శివకుమార్,ట.ఎస్.ఎం. ఐ సి.చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ,అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిదులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు

తెలంగాణ పథకాలు కర్ణాటకలో అమలు చేయాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 6: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కర్ణాటకలోనూ అమలు చేయాలని రాష్ట్ర అబ్కారీ, క్రీడా, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్ర పర్యటన లో భాగంగా దక్షిణ కన్నడ ప్రధాన కేంద్రం మంగళూరు లో గీతవృత్తిని పునరుద్ధరించాలని స్వామి ప్రణవానంద చేపట్టిన మహాపాద యాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుల వృత్తులకు పూర్వవైభవాన్ని తీసుకొస్తున్నారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో గీత వృత్తిని పునరుద్ధరించేందుకు చేస్తున్న పోరాటాలకు తెలంగాణ గౌడ సంఘాలు మద్దతుగా ఉంటాయని వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలో గీత వృత్తిని పునరుద్ధరణ కోసం చేపట్టిన మహా పాదయాత్రను ఆయన స్వాగతించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా మంగళూరు చేరుకున్న మంత్రికి వేలాదిమంది ఈడిగ, గీత కార్మిక, వృత్తిదారులు స్వాగతం పలికారు.

ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితం అంబులెన్స్ సేవలు

జగిత్యాల , జనవరి 6:(నేటిని జం ప్రతినిధి): కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామ లో ప్రతిమ ఫౌండేషన్ ఆధవర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలను ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు డాక్టర్ దీపా ప్రారంభించారు.

అనంతరం మాట్లాడుతూ ఉచిత అంబులెన్స్ అందుకున్న గ్రామస్థుల కు శుభాకాంక్షలు తెలిపారు ,రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పూర్తి నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామ పంచాయతీల సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా, ఆసుపత్రిలో పేషంట్స్ మారుతు న్నాయని , గ్రామాలు అభివృద్ధి చెందితేనే గాంధీ జీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని అన్నారు.

మహిళలు, నిరుద్యోగులు ఆర్థిక అభివృద్ధి కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, రైతులకు బ్యాంకులు త్వరితగతిన రుణాలు అందించేందుకు ప్రభుత్వాల కృషి చేయాలని కోరారు. ముందుగా అంబులెన్స్ సేవలు ప్రారంభించడానికి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, డాక్టర్ దీప గ్రామ మహిళలు మంగళ హారతులతో కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైర హేమలత మల్లేశం, సామాజిక కార్యకర్త ఎన్.ఆర్.ఐ దేవ్ యాదవ్, ఉపసర్పంచ్ లోక సర్సారెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ ప్రజలుగ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సుధాకర్ రావును పరామర్శించిన ఎమ్మెల్సీ,డీసీసీ అధ్యక్షులు ఆది

రాజన్న సిరిసిల్ల, జనవరి 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రావు తనయుడు రాజన్న ఆలయ ఉద్యోగి వేణు గోపాల్ రావు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వారి వెంట నాయకులు సంగ స్వామి యాదవ్, చిలుక రమేష్ సోయానేని కరుణాకర్, తదితరులు ఉన్నారు

మున్సిపల్ లే-అవుట్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

-రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పూర్తి ఆధారాలతో మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

రాజన్న సిరిసిల్ల, జనవరి 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శాసనసభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు వేములవాడలో 100 కోట్ల భూకుంభకోణం జరిగిందని చెప్పి, వాటికి సంబంధించిన వివరాలు బయట పెట్టకుండా, భూ కుంభకోణం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పరాయి దేశమైన జర్మనీ వెళ్లిపోయాడని, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని లే-అవుట్ బ . ్ర వ ం ం ల ం అన్యాక్రాంతమవుతున్నాయని, కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకొని, వాటిని కాపాడాలని లే-అవుట్ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కూడిన పూర్తి ఆధారాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు నెల రోజుల క్రితం వేములవాడ. ఎం.ఎల్.ఏ చెన్నమనేని రమేష్ బాబు 100 కోట్ల కుంభకోణం జరిగిందని , అధికార పార్టీలో ఉంటూ ఆరోపణ చేయడమే కాకుండా వాటిని నిరూపించకుండా, భూ కబ్జాదారులపై అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై, నిందారోపణలు చేస్తూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీని, మమ్మల్ని బద్నాం చేసి, రాబోవు ఎన్నికలలో లబ్ధి పొందేందుకు స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వేములవాడ మున్సిపల్ పరిధిలో గల సుమారు 140 గుంటల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను, పూర్తి ఆధారాలతో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, పెట్టి భూ కబ్జాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని, మేము ఫిర్యాదు చేసింది కేవలం 30% శాతం మాత్రమేనని ఇంకా 70% శాతం అక్రమాలు జరిగాయని వాటిపై అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే బయటపెట్టాలని లేని యెడల అట్టి వివరాలను కూడా మేమే వెలుగులోకి తెస్తామని ఆయన అన్నారు. విద్యుత్ సహకార సంస్థ(సెస్)లో కూడా అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ చేసి పద్దీతో సహా రికవరీ చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే రమేష్ బాబు మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, చంద్రగిరి శ్రీనివాస్, సంఘ స్వామి, కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సత్యనాదెల్లతో భేటీ అయిన కేటీఆర్.. ఫొటోలు పోస్ట్ చేసిన మంత్రి

హైదరాబాద్, జనవరి 6:తెలంగాణ మంత్రి కేటీఆర్ ..ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్లతో భేటీ అయ్యారు. కాగా సత్య నాదెళ్ల భారత పర్యటనలో ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ కు వచ్చిన ఆయనతో కేటీఆర్ స్నేహపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ తెలిపారు. ఇద్దరు హైదరాబాదీల కలయికతో ఈరోజు గొప్పగా ప్రారంభమయిందని ఆయన అన్నారు. బిజినెస్, బిర్యానీ గురించి మాట్లాడుకున్నామని తెలిపారు. సత్య నాదెళ్ల హైదరాబాద్ లోనే పెరిగిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఆయన విద్యాభ్యాసం కొనసాగింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, హైదరాబాద్ లో అవకాశాలు తదితర అంశాలను సత్య నాదెళ్లకు కేటీఆర్ వివరించినట్టు సమాచారం. లేటెస్ట్ టెక్నాలజీపై కూడా ఇరువురూ చర్చించినట్టు తెలుస్తోంది.

టి యు డబ్ల్యూ జే 143 మహా సభ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 6:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యూ జే హెచ్ 143) రాష్ట్ర ద్వితీయ మహా సభ పోస్టర్ ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే శుక్రవారం యూనియన్ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ పఠాన్ చెరువు లో జరగనున్న ద్వితీయ మహా సభ, జర్నలిస్టుల జాతరకు టియుడబ్ల్యూజే హెచ్ 143జిల్లా జర్నలిస్టులు హాజరు కావాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం జర్నలిస్టులు సైతం మన రాష్ట్రంలో - మన యూనియన్ పేరుతో ఉద్యమించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు నూతన ఉత్సాహంతో యూనియన్ ఆవిష్కరించుకుని తెలంగాణ ఉద్యమ పోరాటంలో పోరాట ప్రతిభ కనబరిచిన యూనియన్ ద్వితియ మహాసభలకు జర్నలిస్టు మిత్రులు ఆధిక సంఖ్యలో తరలిరావచ్చి విజయవంతం చేయాలనికోరారు .పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్ల్యూజే హెచ్ 143నాయకులు..ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, రాచర్ల లక్ష్మీనారాయణ, తీగల మల్లి ఖార్జున్,

,పర్కాల ప్రవీణ్ ,అతికం రఘు ,ఇస్మత్ మోహినోద్దిన్ ,సామల గట్టు ,ఆసరి మహేష్ ,నవీన్ ,ప్రసాద్ రెడ్డి , ఇరుకుల్ల ప్రవీణ్ ,మునిందర్ రెడ్డి ,రాజతిరుమల్ ,భాస్కర్ ,బాతు శ్రీకాంత్ ,గడదాస్ ప్రసాద్ , ఇస్మత్, కలీమ్ ,సల్మాన్ ,నవీన్ ,శ్రీ కాంత్ , కృష్ణ ,బాబు ,శ్యామ్ ,మధు ,బుర్ర శ్రీనివాస్ , బండి చంద్రమౌళి ,శ్రీనివాస్ ,పర్శారం తదితరులు పాల్గొన్నారు.

ఎస్రీ ఇండియా కార్బన్ ఫుట్‌ప్రింట్ అవేర్‌నెస్ యాప్‌ను ప్రారంభం

హైదరాబాద్, జనవరి 6:: ప్రముఖ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ () సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన ఎస్రీ ఇండియా, వ్యక్తిగత స్థాయిలో కార్బన్ ఫుట్‌ప్రింట్ గురించి అవగాహన పెంచడానికి హిందీ మరియు ఇంగ్లీషులో యాప్‌ను ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. 'కార్బన్ జాగ్రుక్' లేదా 'కార్బన్‌అవేర్' యాప్ పౌరులు తమ కార్బన్ పాదముద్రను అంచనా వేయడానికి మరియు తగ్గించడానికి వీలు కల్పిస్తుంది. అప్లికేషన్ ఉపయోగించడానికి చాలా సులభం. దీనికి లాగిన్ లేదా డౌన్‌లోడ్ అవసరం లేదు మరియు వినియోగదారు యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సేకరించదు. ఇక్కడ క్లిక్ చేయడం ద్వారా యాప్‌ని యాక్సెస్ చేయవచ్చు కార్బన్ చేతన ప్రవర్తన మరియు ఎంపికల ద్వారా స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ఎస్రీ ఇండియా ప్రయత్నంలో ఈ ప్రకటన భాగం. ఈ యాప్ కమ్యూనిటీ స్థాయిలో అధిక కార్బన్ పాదముద్రకు గల కారణాలను అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఎస్రీ ఇండియాఈ డేటాను స్థానిక పరిపాలనలతో పంచుకోవాలని యోచిస్తోంది, తద్వారా వారు పౌరులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవచ్చు.మనం కారులో ప్రయాణించినప్పుడల్లా, విమానంలో ప్రయాణించినప్పుడు లేదా ఎలక్ట్రికల్ ఉపకరణాన్ని ఉపయోగించినప్పుడల్లా వాతావరణంలో ఏర్పడే వాయువుల జాడను వదిలివేసి గ్లోబల్ వార్మింగ్‌కు దోహదపడతాము. ఈ ఉద్గారాలు మన వాతావరణాన్ని అధ్వాన్నంగా మార్చడానికి బలవంతం చేస్తున్నాయి. కార్బన్‌అవేర్ యాప్ అనేది వ్యక్తిగత స్థాయిలో మనం ఎంత కార్బన్ పాదముద్రను సృష్టిస్తున్నామో మరియు దానిని తగ్గించడానికి మనం ఏమి చేయగలమో అర్థం చేసుకోవడానికి మనలో ప్రతి ఒక్కరికి సహాయపడటానికి ఎస్రీ భారతదేశం యొక్క చొరవ. ఎస్రీ ఇండియా ఏం డి యాజేన్ ధ్రా కుమార్. ప్రకారం, "కరువు, వరదలు మరియు జాతుల నష్టం వంటి వాతావరణ మార్పుల యొక్క చెత్త ప్రభావాలను అరికట్టడానికి, 2070 నాటికి కార్బన్ డయాక్సైడ్‌ఉద్గారాలను 'నెట్ జీరో'కి తీసుకురావడం ఒక దేశంగా మన కోసం వెళ్ళే మార్గం. మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలను మరింత పర్యావరణ స్పృహతో ఆలోచించేలా మరింతగా ఆలోచించేలా చేయడానికి 'లైఫ్' ? లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ మరియు 'ప్రో ప్లానెట్ పీపుల్' అనే పదాలను ప్రవేశపెట్టారు. ఎస్రీ ఇండియా కార్బన్ అవగాహన అనేది మన కార్బన్ పాదముద్ర గురించి అవగాహన పెంపొందించడానికి మరియు 2070 నాటికి 'నెట్-జీరో'గా ఉండాలనే భారతదేశం యొక్క నిబద్ధతకు మనం ఎలా సహకరించగలమో మనలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చేయడానికి ఒక నిర్దిష్ట దశ ఉంటుంది అని అన్నారు

డౌ జోన్స్ సుస్థిర సూచీలో మరోసారి అగ్రస్థానం పొందిన లానెక్సెస్

హైదరాబాద్, జనవరి 6:సుస్థిరదాయకత పరంగా లానెక్సెస్ మరోసారి అత్యధిక స్కోర్‌లను సాధించింది: ఈ స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ డౌ జోన్స్ సస్టైన బిలిటీ ఇండెక్స్ యూరప్‌లో "కెమికల్స్" విభాగంలో 100 పాయింట్లకు 85 స్కోర్ చేసి మొదటి స్థానంలో నిలిచింది. డిజెఎస్ఐ వరల్డ్ లో, మునుపటి సంవత్సరం వలె రెండవ స్థానంలో నిలిచింది. . "డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ లో తిరిగి పొందిన అత్యుత్తమ ర్యాంకింగ్ మా నిబద్ధతకు ధ్రువీకరణ, ప్రోత్సాహం రెండూగా మేం భావిస్తున్నాం" అని అన్నారు.డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ లకు సంబంధించి, కంపెనీలు పర్యావరణం, సామాజిక బాధ్యత, కార్పోరేట్ గవర్నెన్స్ రంగాలలో మూల్యాంకనం చేయబడతా యి. డిజెఎస్ఐ వరల్డ్ ఒక పరిశ్రమకు అంచనా వేయబడిన గ్లోబల్ కంపెనీలలో టాప్ 10 శాతం వాటిని జాబితా చేస్తుంది, డిజెఎస్ఐ యూరోప్ అనేది యూరప్ లో ప్రధాన కార్యాలయం ఉన్న టాప్ 20 శాతం కంపెనీలను జాబితా చేస్తుంది. 1.5 డిగ్రీ మార్గం లానెక్సెస్ శీతోష్ణస్థితి వ్యూహం. బయటి సంస్థలు అనేకం శీతోష్ణస్థితి పరిరక్షణకు లానెక్సెస్ సమర్థవంతమైన నిబద్ధతను గుర్తించాయి. ఇటీవల ప్రఖ్యాత సైన్స్ బేస్డ్ టార్గెట్స్ ఇనిషియేటివ్ (ఎసిటి). శీతోష్ణస్థితి పరిరక్షణ ఉమ్మడి కార్యాచరణ సంస్థ సిడిపి, ఐరాస గ్లోబల్ కాంపాక్ట్, వరల్డ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ మరియు వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనేవి, తన ఉద్గారాలను తగ్గించడానికి గ్రూప్ ఎంచుకున్న లక్ష్యాలను మదింపు చేశాయి. ఈ క్రమంలో, ఉత్పత్తి (స్కోప్ 1), శక్తి వనరులు (స్కోప్ 2), అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ వాల్యూచెయిన్ (స్కోప్ 3)లో ప్రత్యక్ష ఉద్గారాలను తగ్గించే ప్రణాళికలను ఎస్బీటిఐ విశ్లేషించింది. మూడు సంవత్సరాల క్రితమే లానెక్సెస్ 2040 నాటికి స్కోప్ 1, స్కోప్ 2 ఉద్గారాలలో వాతావరణ-తటస్థంగా మారాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2022లో, ఈ స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ స్కోప్ 3 ఉద్గారాలకు సంబంధించి శీతోష్ణస్థితి తటస్థతకు తన లక్ష్యాన్ని విస్తరించింది

నూతన శివదీక్ష అన్నదాన భవనంను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థ పు మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, జనవరి 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని భగవంతురావు నగర్ లో శుక్రవారం శ్రీ పార్వతి రాజరాజేశ్వర శివ దీక్ష సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నూతన శివదీక్ష అన్నదాన భవనమును మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క భవన నిర్మాణం 2011లో ప్రారంభమైందని దాదాపు 12 సంవత్సరాల తర్వాత దాతల సహకారంతో రెండంతస్తుల భవనం పూర్తయిందని భవన నిర్మాణానికి సహకరించినటువంటి దాతలకు వర్తక వ్యాపారులకు పట్టణ ప్రముఖులకు శివదీక్ష సేవా సమితి ట్రస్ట్ భవనాన నిర్మాణానికి అనునిత్యం కృషిచేసిన ట్రస్టు అధ్యక్షులు మచ్చ కిషన్ కి ట్రస్ట్ సభ్యులు చేపూరి రవి రాపెల్లి శ్రీధర్ కి మరియు మిగతా ట్రస్టు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందినటువంటి వేములవాడ రాజరాజేశ్వరి క్షేత్రంలో శివరాత్రి ముందర ఎంతో భక్తి శ్రద్ధలతో శివ దీక్ష తీసుకునే స్వాములకు భోజనం మరియు వసతి ఉండే విధంగా ట్రస్ట్ సభ్యులు దాతలతో విరాళాలు సేకరించి శివదీక్ష మరియు ఇతర దీక్షలు తీసుకునే స్వాములకు మాత్రమే భోజనము మరియు వసతి ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాంటి సేవా కార్యక్రమాలు ట్రస్ట్ సభ్యులు మరిన్ని చేయాలని మానవసేవే మాధవసేవ అని ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని సేవా సమితి సభ్యులకు భవన నిర్మాణానికి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు భవన నిర్మాణం తర్వాత భవనంలో సౌకర్యాల కోసం కోయినేని అంజయ్య వారి భార్య కీర్తిశేషులు లక్ష్మి జ్ఞాపకార్థం మూడు లక్షల రూపాయల తో ఫర్నిచర్ ను మోటూరి ప్రవీణ్ వారి తండ్రి జ్ఞాపకార్థంగా నగుబోతు రవీందర్ వారి తండ్రి జ్ఞాపకార్థంగా ట్రస్టులో శివ స్వాములకు సౌకర్యాలు కల్పించారని మరియు ప్రముఖులు తోటరామ్ చీటీ రామారావు కి సహకరించిన అందరు దాతలకు ఆ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు దీవెనలు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని మీరు చేసే సేవా కార్యక్రమాల్లో మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నాగేంద్ర చారి ,సెస్ డైరెక్టర్ నామల ఉమా లక్ష్మి రాజు ,స్థానిక కౌన్సిలర్ గోలి మహేష్ ,బింగి మహేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు, ట్రస్టు సభ్యులు, మాజీ సెస్ డైరెక్టర్లు జడల శ్రీనివాస్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

- జమియతుల్ హుఫ్ఫాజ్ లో వక్తల పిలుపు

కరీంనగర్, జనవరి 6: (నేటినిజం ప్రతినిధి): మానవత్వమే పునాదిగా సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమియతుల్ హుఫ్ఫాజ్ బాధ్యులు హాఫిజ్ మంఖబత్ శాఖాన్, హాఫిజ్ ఖాన్లు జియావుల్లా ఖాన్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని నాకా చౌరస్తాలోజమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు మసీదుల అధ్యక్షులు మాట్లాడుతూ అల్లాహ్ తన విశ్వాసులకు కరుణ, ప్రేమతో మెలగాలని ఆదేశించారని, సోదరభావంతో ఒకరికొకరు సహకరించుకుంటూ ఎల్లప్పుడూ మానవాళికి సేవ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో సేవ చేస్తున్న ఇమామ్‌లు ముస్లిం సమాజానికి దిశా నిర్దేశం చేయాలని అన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న మసీదుల ఇమామ్లకు మత గురువులకు జీతాలు సకాలంలో అందించాలని కోరారు. ఎల్లప్పుడూ వారి బాగోగులు చూసుకునే బాధ్యత మసీదు కమిటీలపై ఆయా గ్రామాల్లో ఉంటుందని చెప్పారు. పట్టుదలతో సమాజ సేవలో నిమగ్నమైన మత గురువులకు మసీదు కమిటి పాలకవర్గం సకాలంలో జీతం ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ వసీముద్దీన్, హాఫీజ్ సాదిఖ్ అలీ, సమద్ నవాబ్, హాఫీజ్ సయ్యద్ రిజ్వాన్, సంక్షేమ కార్యదర్శి హాఫీజ్ మోజామ్ హుస్సేన్ ఫైజీ, హాఫీజ్ ఫరీదుద్దీన్ అంజత్, ముహమ్మద్ వాసే, ముహమ్మద్ జమాల్ సాహిబ్, ముఫ్తీ ముహమ్మద్ షాదాబ్ తఖి పాల్గొన్నారు.

మహీంద్రా విశ్వవిద్యాలయం ములేట్ 2023 తేదీల ప్రకటన

హైదరాబాద్, జనవరి 6:మహీంద్రా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ లా, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టి డిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటి, న్యాయ విద్య కోసం అంకితం చేయబడింది, విశ్వవిద్యాలయం రాబోయే విద్యా సంవత్సరానికి న్యాయ ప్రవేశ పరీక్షను ములేట్ 2023 8 జనవరి 2023న నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు. సమీకృత ఐదేళ్ల ప్రోగ్రామ్‌లను కలిగి ఉంటాయి. కార్పోరేట్ చట్టం, వ్యాపార , క్రిమినల్ , అంతర్జాతీయ, మేధో సంపత్తి , పౌర , సాంకేతిక చట్టం , ప్రైవేట్ వంటి తప్పనిసరి డొమైన్‌లలో నైపుణ్యం కలిగిన కొత్త తరం న్యాయ నిపుణులను పెంపొందించే లక్ష్యంతో ఈ కోర్సులు జాగ్రత్తగా నిర్వహించబడ్డాయి. చట్టం, ప్రజా చట్టం.బి ఎ ., ఎల్ ఎల్ బి యొక్క కోర్సు నిర్మాణం మేనేజ్‌మెంట్ స్టడీస్ లా యొక్క పరస్పర సంబంధంపై దృష్టి సారించి రూపొందించబడింది,

మహీంద్రా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ లా, ప్రముఖ పరిశ్రమ-విద్యా నేపథ్యం, గ్లోబల్ ఎక్స్‌పోజర్ , రీసెర్చ్ ఫోకస్ కలిగి ఉన్న అంతర్జాతీయ అనుభవజ్ఞులతో కూడిన అంతర్జాతీయ ఫ్యాకల్టీ రోస్టర్‌ను కలిగి ఉంది. పరిశ్రమ అనుభవజ్ఞుల శక్తివంతమైన జాబితా పాఠ్యాంశాలు సమకాలీనంగా, నిరంతరం అభివృద్ధి చెందుతూ ప్రపంచ వ్యాపార పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండేలా నిర్ధారిస్తుంద ని అన్నారు. ఆమోదించబడిన బి ఎ ., ఎల్ ఎల్ బి 2023-2024 విద్యా సంవత్సరానికి (ఆనర్స్) బి బి ఎ , బి ఎ ., ఎల్ ఎల్ బి.(ఆనర్స్.) ఒక్కో ప్రోగ్రామ్‌లో 60 మంది విద్యార్థులు. ములేట్ 2023 ఇంగ్లీష్ సామర్థ్యం, ??తార్కిక అభ్యాసం, సాధారణ జ్ఞానం మరియు ప్రస్తుత వ్యవహారాలు, గణితం న్యాయపరమైన తార్కికం ఆధారంగా 90 బహుళ ఎంపిక ప్రశ్నలను కలిగి ఉంటుంది. ములేట్ 2023 ప్రతికూల మార్కింగ్‌ని కలిగి ఉంటుంది, కాబట్టి ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు